జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా **జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేఖరుల ఇంచార్జిలు మరియు మండల రిపోర్టర్లు** కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | ఆదివారం 22 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 119 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

శంషాబాద్ విమానాశ్రయంలో భారీ బంగారం పట్టివేత



రూ.1.37 కోట్ల విలువైన బంగారం, ఇద్దరు అరెస్ట్

డిఆర్ఐ అధికారుల తనిఖీలో 1049 గ్రాముల విదేశీ బంగారం సీజ్

రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు భారీ బంగారం అక్రమ రవాణాను భగ్నం చేశారు. డిఆర్ఐ అధికారులకు వచ్చినపక్కా సమాచారంతో మంగళవారం దుబాయ్ నుండి మస్కట్ మీదుగా హైదరాబాద్ వచ్చిన ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా ట్రాలీ బ్యాగ్‌లోని వాలెట్‌లో దాచి ఉంచిన 9 విదేశీ బంగారు బిస్కెట్లను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బంగారం బరువు 1049.76 గ్రాములు, 24ఖ / 999 స్వచ్ఛతతో ఖూజు మార్కింగ్ కలిగి ఉంది. దీని విలువ సుమారు రూ. 1.37 కోట్లుగా అంచనా. విచారణలో బయట టెర్మినల్ వద్ద వేచి ఉన్న మరో వ్యక్తికి ఈ బంగారాన్ని అందజేయాల్సి ఉందని తేలింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు రిసీవర్‌ను కూడా అరెస్ట్ చేశారు.చెల్లుబాటు అయ్యే దిగుమతి పత్రాలు లేకుండా అక్రమ రవాణాకు యత్నించినందుకు కస్టమ్స్ చట్టం, 1962 కింద బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రయాణికుడు, రిసీవర్ ఇద్దరినీ కస్టమ్స్ చట్టం ప్రకారం అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.



హైడ్రాధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం

రైతుల భూముల్లో కంచే ఏర్పాటు

బఫర్ జోన్ లో నిర్మించిన భారీ షెడ్ల జోలికి వెళ్ళని హైడ్రా

పేదలకు ఒకన్యాయం, పెద్దలకు ఒక న్యాయమా

బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ షెడ్లను కూల్చివేయాలి

పక్షపాత వైఖరి మానుకోవాలంటూ హైడ్రా అధికారులపై ఆగ్రహం

శంషాబాద్ లో 400 కోట్ల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జాకు యత్నం



ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్

శంషాబాద్ లో ప్రభుత్వ భూమి కాపాడాలని జిల్లా కలెక్టర్ కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి



UDGAM · Unclaimed Deposits Gateway To Access information

మీ బ్యాంక్‌లో
10 సంవత్సరాల కంటే
ఎక్కువ కాలం నుండి
క్లెయిమ్ చేయకుండా
పడి ఉన్న
మీ డబ్బుని మళ్ళీ
ఉపయోగపరచుకోండి



UDGAM లో దీనిని కనుగొనండి
మరియు బ్యాంక్ నుండి
క్లెయిమ్ చేసుకోండి

- UDGAM పోర్టల్‌పై లాగిన్ అవ్వండి
- ఖాతాదారుని పేరు, చిరునామా, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి



UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు,
https://rbikehtahai.rbi.org.in/UDGAMని సందర్శించండి
ఆర్‌బిఐ వాట్సాప్ ద్వారా ప్రజలకు అవగాహన సందేశాలు పంపుతోంది
99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దుపై హామీలు కాదు అమలు కావాలి. స్పష్టమైన అధికారిక ప్రకటన చేయాలి.

డంపింగ్ యార్డు కు కేటాయించిన భూమితో సహా మొత్తం ప్రభత్వ భూమిని పేదలకు పంచాలి.

డిసెంబర్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ.



కొత్తూరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డు ఏర్పాటు కు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641 ని రద్దు చేయాలని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 49 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గ్రామంలో ఈ ఉద్యమాన్ని పక్క దారి పట్టించేందుకు పరిశ్రమల పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారు, ప్రజలకు వాస్తవిక పరిస్థితులను చెప్పటానికి, మంత్రి ఇచ్చిన హామీ పై, ప్రస్తుతం పరిణామాలపై దీక్షా శిభిరంలో జేఏసి నాయకులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణు వర్దన్ రెడ్డి మాట్లాడుతూ.... రేపటితో ఈ నిరాహార దీక్షలు 50 రోజులకు చేరతాయని , ఈ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి డంపింగ్ యార్డు పై ఇచ్చిన హామీని స్తానిక శాసన సభ్యులు నమ్మి విశ్వసిస్తే మా మంత్రి హామీ ఇచ్చారు మీరు రండి కలెక్టర్ దగ్గరకు తీసుకెళ్తా లేక ఇంచార్జి మంత్రి దగ్గరకు తీసుకెళ్తా మీకు ఒక హామీ ఇస్తా జీవో ను ఒక 10 రోజుల్లో రద్దు చేయిస్తా అనే స్పష్టమైన హామీ ఇవ్వాలి. లేని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో నీ ఇల్లు ముట్టడిస్తాం, నీవు కలసివస్తే మీ సీఎం ఇల్లు ముట్టడిస్తాం అని అన్నారు. ఇక్కడ ఈ సమస్య పరిష్కారం కాకముందే అభివృద్ధి పేరుతో కాలుష్య పరిశ్రమలు తీసుకొస్తే చూస్తూ ఊరుకోం అన్నారు.జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్ మాట్లాడుతూ..ప్రజల తరుపున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఒకటే ప్రజలకు నష్టం చేసే డంపింగ్ యార్డు ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి ఈ భూముల్లో ఇప్పుడు పొల్యూషన్ కంపెనీలు తెస్తా అంటే కుదరదు. మీకు చేయనైతే ఆ భూముల్లో కాలుష్యం లేని పరిశ్రమలను ఏర్పాటు చేయండి, లేకపోతే ఆ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమాన్ని జీవో రద్దు చేసేవరకు కొనసాగిస్తామని, ఇకనుండి ఉధృతం చేస్తామని అన్నారు.సీపీఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ... 49 రోజులుగా కొనసాగుతున్న ఉద్యమానికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, మంత్రి గాని స్థానికి శాసన సభ్యులు ఇచ్చిన మాట ప్రకారం ఎప్పటిలోగా డంపింగ్ యార్డు ను రద్దు చేస్తారో స్పష్టంగా చెప్పాలి. పరిశ్రమలను , అభివృద్ధిని స్వాగతిస్తాం కానీ అభివృద్ధి పేరుతో కాలుష్యం పరిశ్రమలు తీసుకొస్తే సరైనది కాదు. స్తానిక శాసన సభ్యులు వెంటనే జేఏసీ నాయకులతో చర్చించి జీవో 641 రద్దు పై స్పస్తమైన ప్రకటన చేయాలని, లేని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు.జేఏసీ కన్వీనర్ పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ.... రాష్ట్ర మంత్రి నందిగామలో డంపింగ్ యార్డు రాదు రానివ్వను అన్నారు, దానికి జేఏసీ తరుపున స్వాగతించడం జరిగింది. కానీ జేఏసీ గా ఎప్పటిలోగా రద్దు చేస్తారని అడిగాము. స్తానిక శాసన సభ్యులు అభివృద్ధి కార్యక్రమాల పేరుతో సిద్దాపూర్ వచ్చి కనీసం దీక్షా శిబిరాన్ని సందర్శించక పోగా అవమాన పరచే విధంగా మాట్లాడటం సరైనది కాదు. మీరు అవమాన పరిచింది ప్రజలను అనే విషయం మర్చిపోగూడదన్నారు. నిజంగా గత ప్రభుత్వంలో 120 జీవో తెచ్చారని , అందుకే డంపింగ్ యార్డు వచ్చిందనే మీరు ఆ జీవో ను రద్దు చేయొచ్చు,గత నాయకులు తప్పులు చేసి, అన్యాయంగా భూములు గుంజుకుని, అక్రమంగా ఆస్తులు సంపాదిస్తే మీరు అధికారంలోనే ఉన్నారు, దానిపై విచారణ జరిపి వారిని జైలుకు పంపండి, కానీ ఏదో మాట్లాడుతూ సమస్యను పక్కదారి పట్టిస్తూ , ప్రజల మధ్య అనవసర గందరగోళం సృష్టించే ప్రయత్నం సరైంది కాదు అన్నారు. ఇప్పుడు పరిశ్రమలు వస్తె డంపింగ్ యార్డు రాదు అనే కొత్త చర్చకు తెరలేపి కాలుష్య కారక పరిశ్రమల స్థాపనలు ఆపివేయాలి, ఆ భూములను పేదలకు పంచాలి. డంపింగ్ యార్డు రద్దు కొరకు మంత్రి ఇచ్చిన హామీ నెరవేరకపోతే డిసెంబర్ 7 తరువాత ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అప్పుడు జరిగే పరిణామాలకు స్తానిక శాసన సభ్యులే బాధ్యత వహించాలని అన్నారు.జేఏసీ కో ఆర్డినేటర్ తిరుమలయ్య మాట్లాడుతూ... ఉద్యమం ప్రజాస్వామ్య బద్దంగా ఒక క్రమ పద్ధతిలో జరుగుతుందని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించక పోవడం , హామీ ఇచ్చిన మంత్రి అధికారిక ప్రకటన చేయించక పోవడం ఏంటని ప్రశ్నించారు.

పారిశుధ్య కార్మికురాలిపై దాడి చేస్తే ఊరుకునేది లేదు!

నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

సీఐటీయూ నేత అల్లి దేవేందర్

రమణమ్మపై దాడిని ఖండిస్తూ చేవెళ్లలో నిరసన



చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి): పారిశుధ్య కార్మికురాలిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణంలోని 45వ డివిజన్లో పారిశుధ్య కార్మికురాలు రమణమ్మపై బాలకృష్ణ దాడి చేయడాన్ని ఖండిస్తూ చేవెళ్ల పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరేష్ ఆధ్వర్యంలో ఈ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే విధులకు హాజరై ప్రజల ఆరోగ్యం కోసం కష్టపడుతున్నారని తెలిపారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులపై దాడులు చేయడం దారుణమన్నారు. రమణమ్మపై దాడి చేసిన బాలకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

అరెస్ట్ చేయకుంటే ఆందోళనలు

పారిశుధ్య కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అల్లి దేవేందర్ కోరారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ చేవెళ్ల ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరేష్, ఉపాధ్యక్షులు దస్తగిరి, మాణిక్యం, సీమోన్, వినోద్, నరసింహ, వెంకటయ్య, భాస్కర్, మానెమ్మ, శివయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల్లో లిటిల్ స్కాలర్స్ విద్యార్థుల ప్రతిభ

తలకొండపల్లి మండల స్థాయి టాలెంట్ టెస్ట్లో ప్రథమ స్థానం



తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల్లో లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాలకు చెందిన బి.శ్రీజ,ఎం.అఖిల్,పి.ప్రణవి ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా,లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు.సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచడం, శాస్త్రీయ ఆలోచనను అభివృద్ధి చేయడం, సృజనాత్మకతను వెలికితీయడమే చెకుముకి సైన్స్ సంబరాల ముఖ్య ఉద్దేశ్యం.ఈ సంబరాల్లో భాగంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్లో సైన్స్,గణితం,సాధారణ జ్ఞానం వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు.విద్యార్థులు వాటికి చక్కగా సమాధానాలు ఇచ్చి తమ తెలివితేటలను నిరూపించుకున్నారు.ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ గిరి,సుభాష్,కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి,తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని వారు కొనియాడారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ...విద్యార్థులు ఇదే స్ఫూర్తితో కష్టపడి చదువుతూ,భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ పాఠశాలకు,తల్లిదండ్రులకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ విద్యార్థుల అభివృద్ధికి అండగా ఉంటుందని తెలిపారు.విద్యార్థుల విజయంపై తల్లిదండ్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్

కృంగిన మ్యాన్‌హోల్.. పట్టించుకోని అధికారులు!



ఎల్బీనగర్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ఎల్బీనగర్ చౌరస్తాలోని పిల్లర్ నంబర్--2 సమీపంలో మ్యాన్‌హోల్ కృంగిపోవడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన కూడలిలో మ్యాన్‌హోల్ దెబ్బతిని ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులకు ఈ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టి, ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు

సహజ సిద్ధమైన ఆహార పదార్థాలపై వినియోగదారుల్లో ఆసక్తి

హైదరాబాద్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : సహజ సిద్ధమైన ఆహార పదార్థాలపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో టాటా సాల్ట్ హిమాలయన్ రాక్ సాల్ట్‌కు ఆదరణ పెరుగుతోందని సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉప్పులో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి సహజ ఖనిజాలు స్వల్ప పరిమాణంలో ఉంటాయని పేర్కొన్నారు.



ఉప్పులో కనిపించే సహజ రంగులకు ఖనిజ కణాలే కారణమని, ప్రయోగశాల పరీక్షల్లో తమ ఉత్పత్తిలో కృత్రిమ ఆహార రంగులు లేవని నిర్ధారణ అయిందని వెల్లడించారు. సంబంధిత నాణ్యత, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తి ఉందని తెలిపారు. వంటకాల తయారీలో, చివరగా ప్రత్యేక రుచి అందించేందుకు కూడా దీనిని ఉపయోగించవచ్చని పేర్కొన్నారు. వినియోగదారులకు సహజ ఖనిజాలతో కూడిన నాణ్యమైన ఉత్పత్తిని అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

భక్తి,బలం ధైర్యానికి ప్రతీక అయిన ఆంజనేయ స్వామి ఆశీస్సులు మున్సిపాలిటీ ప్రజలందరిపై ఉండాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్

కొత్తూరు నుండి గట్టుపల్లి హనుమాన్ దేవాలయం వరకు పాదయాత్ర



కొత్తూరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి) కొత్తూరు మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మారుతి హనుమాన్ దేవాలయం నుండి శ్రీ గట్టుపల్లి వీర హనుమాన్ టెంపుల్ వరకు పార్టీలకతీతంగా అందరూ కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆంజనేయ స్వామి దివ్య ఆశీస్సులతో ప్రజలందరికీ ధైర్యం,ఆరోగ్యం, ప్రశాంతత,విజయం కలగాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో చింత సాయి తేజేశ్వర్,ఆంజనేయులు గౌడ్, సత్యనారాయణ,పాతులవత్ రాంజా నాయక్,బ్యాగరి రాజు, రాజారాం హార్డ్వేర్ అశోక్,బైక్ రమేష్,ఎర్రవెల్లి చంటి, కొండారెడ్డి విష్ణుమూర్తి,చీ= నాగేష్,కొండారెడ్డి సుమన్, రంజా,కుందన్,తుప్పర వంశి, తదితరులు పాల్గొన్నారు.ం

నూతన బాధ్యతలతో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



ఎల్బీనగర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ తెలంగాణ లేబర్ సెల్ కో కన్వీనర్ గా ఉమామహేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఈ నియామకాన్ని ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ సూర్యాపేట జిల్లా కార్మిక సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి: సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్



అబ్దుల్లాపూర్‌మెట్/ నవంబర్ 21 (ప్రజాజ్యోతి): చిన్నారులను ప్రాణాంతకమైన పోలియో వ్యాధి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అబ్దుల్లాపూర్‌మెట్ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. నేడు అబ్దుల్లాపూర్మెట్ గ్రామ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పోలియో అనేది చిన్నారుల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి శాశ్వత అంగవైకల్యానికి కారణమయ్యే ప్రమాదకరమైన వ్యాధి అని పేర్కొన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా చిన్నారులకు రక్షణ కల్పించేందుకు పోలియో చుక్కలు ఎంతో కీలకమని వివరించారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో ముప్పును నివారించవచ్చన్నారు. పిల్లలకు గతంలో పోలియో చుక్కలు వేసినప్పటికీ, ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మరోసారి తప్పనిసరిగా వేయించాలని సూచించారు.గ్రామంలో నాలుగు ప్రాంతాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రామోజీ ఫిల్మ్ సిటీ టికెట్ కౌంటర్ పక్కన,బీసీ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రి, అబ్దుల్లాపూర్ పాత గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రం, జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో పోలియో కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ ఐదేళ్లలోపు చిన్నారులను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకెళ్లి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి చిన్నారికి పోలియో రహిత ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ కోరారు.

గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని పీఏసీఏస్ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని కూడా కలిపి పీఏసీఏస్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు శనివారం డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన 240 నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లిస్ట్‌లో గట్టుఇప్పలపల్లి గ్రామం లేకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తలకొండపల్లి మండలంలో తలకొండపల్లి తర్వాత అత్యధిక జనాభా మరియు విస్తీర్ణం కలిగిన గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధిలో వెనుకకు నెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గ్రామంలో పెద్ద సంఖ్యలో రైతులు ఉన్నారు.వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు,పంట కొనుగోలు వంటి సౌకర్యాల కోసం రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం



చేశారు.గ్రామంలోనే పీఏసీఏస్ కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని,రైతులకు అందుబాటులో రుణ సౌకర్యం లభిస్తుందని నాయకులు తెలిపారు.గతంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం చేస్తామని చెప్పి దాని గురించి పట్టించుకోవడం లేదని,ఇప్పుడు పీఏసీఏస్ కేంద్రం కూడా ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ఈ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి గట్టుఇప్పలపల్లి గ్రామంలో పీఏసీఏస్ కేంద్రం ఏర్పాటు చేసేలా హామీ తీసుకురావాలని కోరారు.లేనియెడల అన్ని పార్టీల నాయకులను మరియు గ్రామ ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.గ్రామ అభివృద్ధికి,రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టుఇప్పలపల్లిని పీఏసీఏస్ కేంద్రంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు,ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య,మండల కృష్ణయ్య,శరత్ చంద్ర శర్మ,విజేందర్ యాదవ్, సాధిక్,బొల్లి కృష్ణ,కొండల్,ఇట్యాల రవీందర్ ,శ్రీశైలం, పురుషోత్తం, రత్నయ్య, ఆంజనేయులు, ప్రవీణ్, మల్లేష్, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ లో 400 కోట్ల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జాకు యత్నం

ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్

శంషాబాద్ లో ప్రభుత్వ భూమి కాపాడాలని జిల్లా కలెక్టర్ కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి

రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఎరంగారెడ్డి జిల్లా శంషాబాద్ రెవెన్యూ పరిధి సర్వే నెం. 626/1 లో గల సుమారు 17 ఎకరాల ప్రభుత్వ భూమి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దాదాపు 400 కోట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని వారి నుండి ప్రభుత్వ భూమి నుండి కాపాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని శనివారం కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు ఆ ప్రభుత్వ భూమిని అక్రమంగా కొనుగోలు చేసినట్లుగా, అంతటితో ఆగకుండా మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తురు.కావున ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని అన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా నమోదు చేసుకుని, ఆక్రమిస్తున్నారని ఎవరైనా అడిగితే బెదిరింపులకు దిగుతున్నారన్నారు.గతంలో రాజేంద్రనగర్ ఆర్డీఓకు,శంషాబాద్ తహసీల్దారుకు పిర్యాదు చేయడం జరిందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూమిని భవిష్యత్తులో ఎవరూ ఆక్రమించకుండా అధికారిక సర్వే ఆధారంగా హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూమి అని సూచించే హెచ్చరిక బోర్డులు



ఏర్పాటు చేయడంతో పాటు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయగలరు.ఇప్పటికే అక్రమ ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ అయితే, చట్టప్రకారం వాటిని తొలగించి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ , ఉపాధ్యక్షులు మురళి గౌడ్,హరికృష్ణ , గూడెపు అశోక్, ఎస్సీఎస్ అధ్యక్షులు రాచమల్ల రమేష్, యూత్ అధ్యక్షులు సాగర్, దీపక్ గౌడ్, బిఆర్ఎస్వీ ప్రెసిడెంట్ శివ, శ్యామ్, సోషల్ మీడియా రోహిత్,తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యం

రాజేంద్రనగర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

హైదర్ గూడ డివిజన్ ఉప్పరపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఘన ప్రారంభం

రెడ్డి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై లాంఛన ప్రారంభం

రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం, హైదర్ గూడ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి రెడ్డి సంఘ భవనంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లాంఛన ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించబడింది. కుటుంబంలో సంపాదించే ప్రధాన వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా నిలవడానికి ఈ జీవిత బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వమే పూర్తిగా ప్రీమియం చెల్లించి ఈ బీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీ మల్లారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఇంద్రపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



కమలానగర్ గ్రంథాలయ అభివృద్ధికి రూ.11 వేల విరాళం

నేలపాటి రామారావు



ఎల్బీనగర్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): వనస్థలిపురం పరిధిలోని కమలానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలకు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి పుస్తకాల కొనుగోలు నిమిత్తం రూ.11 వేల విరాళం అందజేశారు. పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని, గ్రంథాలయాలు భావితరాలకు విజ్ఞాన కేంద్రాలని పేర్కొన్నారు. గ్రంథాలయ భవన విస్తరణకు మరో రెండు గదుల నిర్మాణం అవసరమని అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని మాజీ ఎంపీ, ూూరాజ జాతీయ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కీ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి, మున్సిపల్ అధికారులతో చర్చించి భవన విస్తరణకు కృషి చేస్తానని రామారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, గౌరవ అధ్యక్షుడు టి. వెంకటేశ్వరరావు, అచ్యుతరామారావు, సారంగ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ ట్యాంకర్ తో నీళ్లు

చోద్యం చూస్తున్న మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు

భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో ఇదేం పని అని గ్రామస్తుల ఆగ్రహం



కొత్తూరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ఎల్లినో పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు కు ఇవేమీ పట్టడం లేదు.కొత్తూరు మండలంలోని మక్తగూడలోని ఓ వెంచర్ల నిర్మిస్తున్న ఓ ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ ట్యాంకర్ నీటి సరఫరా చేస్తున్నది.నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే గ్రామపంచాయతీ అధికారులకు మాత్రం ఇవేవీ పట్టడం లేదు.ప్రైవేటు వ్యక్తుల ఇంటి నిర్మాణానికి నీటి సరఫరా చేయడం ఏంటని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సర్పంచ్ ఈ ప్రైవేటు వ్యక్తులపై గ్రామపంచాయతీ వాహనంలో నీటి సరఫరాను ఆపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దేవుని పడకల్ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా కార్యక్రమం ప్రారంభం

ప్రతి కుటుంబం తప్పనిసరిగా భీమా చేయించుకోవాలి



తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) రిదేవునిపడకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా కార్యక్రమాన్ని శనివారం గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్,ఎంపీడీఓ సీతారామమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద,మధ్య తరగతి కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా,ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఈ భీమా ఎంతో అండగా ఉంటుందని చెప్పారు.ప్రతీ కుటుంబంలో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు ఉన్నవారందరూ తప్పనిసరిగా భీమా చేయించుకోవాలని సూచించారు.గ్రామంలో ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా అందరినీ ఈ పథకంలో చేర్చాలని అధికారులకు,వార్డు సభ్యులకు సూచించారు.ఈ భీమా వల్ల భవిష్యత్తులో కుటుంబానికి ఆర్థిక భద్రత లభిస్తుందని,కాబట్టి గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పంచాయతీ కార్యాలయంలోనే భీమా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని,ఆధార్ కార్డు తీసుకువచ్చి పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్,వార్డు సభ్యులు కడమోని రాము,అంబటి లక్ష్మయ్య,రాజమోని జ్యోతి లక్ష్మయ్య,పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్,అంగన్‌వాడీ టీచర్ బౌరమ్మ,వీఓఏ కానుగుల బాలకిష్టయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాలకు ఆర్యవైశ్య సంఘం ఏర్పాట్లు ముఖ్య నాయకులు రాక

ఎల్బీనగర్ నాగోల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) నాగోల్‌లోని జై వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం నాగోల్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో నవంబర్ 22, ఆదివారం కార్తీక వనభోజనాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు బిజెపి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కవిత ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ చీకోటి ప్రవీణ్ నాగోల్ సిఐ జానీ రంగా నరసింహ గుప్తా చింతల సురేందర్ యాదవ్ హాజరుగానున్నారని సంఘ నాయకులు తెలియజేశారు అలాగే సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, పిల్లలకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు, సంగీత విభావరి, మెగా తంబోలా, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం కార్తీక వనభోజనాల అనంతరం సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మొదటి 50 మంది మహిళలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





శేరిలింగంపల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం పద్మశ్రీ పద్మజ రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా నృత్యం, సద శివునకు వందనం, జతిస్వరం, నటేశ కౌతం, శివుడు తాండవమాడెను,శివ చరితం, భావములోన,నాగ స్తుతి,తాండవం, శివాష్టకం, అంశాలను కళాకారులూ గరిమ,సాయి శ్రీనిత,శాన్వి శ్రీ, రితిక, భూమి,అనన్య ,మాన్య, తేజస్విని, మిధున, రిత్విక, నియతి, హిమశ్రీ,నాయన,వేదంశి, అక్షర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

ప్రోటోకాల్‌పై మాట్లాడే నైతిక హక్కు సుధీర్‌రెడ్డికి లేదు

ధర్వల్లి రాజశేఖర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):



ప్రోటోకాల్ గురించి మాట్లాడే ముందు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గతంలో వ్యవహరించిన తీరును గుర్తు చేసుకోవాలని జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ ధర్వల్లి రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. వనస్థలిపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వకుండా వ్యవహరించారని ఆరోపించారు. మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో చేసిన పోరాటాన్ని గుర్తించాలని సూచించారు. పేదలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ, ఎస్టీ మహిళా ప్రజాప్రతినిధిగా తనకే గతంలో ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇవ్వలేదని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ, సంక్షేమ పథకాల పంపిణీకి రాజకీయ అడ్డంకులు సృష్టించవద్దని, ప్రజా సమస్యలపై శాంతియుతంగా పోరాడతామని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నేలపాటి రామారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబురాల్లో సత్తా చాటిన తలకొండపల్లి విద్యార్థులు





తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) చెకుముకి సైన్స్ సంబురాలు 2026 లో భాగంగా జడ్పిహెచ్ఎస్ తలకొండపల్లిలో మండల స్థాయి పోటీ పరీక్షలు శనివారం నిర్వహించడం జరిగింది.మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొన్నారు.ఇట్టి ప్రశ్నపత్రాలను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్.ఝాన్సీలక్ష్మీ ఆవిష్కరించారు.విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడం,ప్రశ్నించే తత్వాన్ని,పరిశీలనా శక్తిని,సృజనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయడమే చెకుముకి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు.పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాల ద్వారా సైన్స్ నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ పోటీ పరీక్షలో విద్యార్థులు సైన్స్,గణితం,సామాజిక అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు.ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీని విజయవంతంగా నిర్వహించారు.పోటీలో ప్రభుత్వ పాఠశాలల నుండి ఇంగ్లీష్ మీడియంలో జడ్పిహెచ్ఎస్ తలకొండపల్లి,తెలుగు మీడియంలో జడ్పిహెచ్ఎస్ తలకొండపల్లి,ప్రైవేట్ పాఠశాలల నుండి లిటిల్ స్కాలర్ హైస్కూల్,రెసిడెన్షియల్ కేటగిరీ నుండి కెజిబివి విద్యార్థులు జిల్లా స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.అలాగే ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈనెల 28నాడు జిల్లా స్థాయిలో జరిగే పోటీలో పాల్గొనాలని కో ఆర్డినేటర్ ఎం.విష్ణుమూర్తి తెలియజేశారు.జిల్లా స్థాయిలో కూడా తలకొండపల్లి మండల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

గంజాయి సాగు, విక్రయాలు చేస్తున్న బీటెక్ విద్యార్థి అరెస్ట్

రెండు గంజాయి మొక్కలు, 4 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం



హైదరాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి): విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటీ మల్కాజిగిరి జోన్ టీమ్-1, జవహర్‌నగర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించి గంజాయి సాగు, కొనుగోలు, విక్రయాలకు పాల్పడుతున్న 22 ఏళ్ల బీటెక్ విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్, సంతోషినగర్‌లో నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు రెండు అడుగుల ఎత్తు కలిగిన రెండు గంజాయి మొక్కలు, 4 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటి మొత్తం విలువ సుమారు రూ. 5,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఈ వ్యవహారంలో గంజాయి సరఫరా చేస్తున్న మూలాలను గుర్తించడంతో పాటు, ఈ అక్రమ దందాతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తుల వివరాలను సేకరించేందుకు పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారు.

యువత భవిష్యత్తును మత్తు పదార్థాలకు బలి కానివ్వం!

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా మల్కాజిగిరి పోలీసులు నిరంతర నిఘా, కఠిన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి పోలీసుల సందేశం: మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. యువత భవిష్యత్తును కాపాడండి.

ఏఎస్‌బీఎల్ లెగసీ రికార్డు స్థాయి అమ్మకాలు



హైదరాబాద్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఏఎస్‌బీఎల్ సంస్థ నిర్మిస్తున్న తొలి నివాస ప్రాజెక్టు 'ఏఎస్‌బీఎల్ లెగసీ' ప్రారంభోత్సవ రోజే రూ.800 కోట్ల విలువైన అమ్మకాలు సాధించిందని ఏఎస్‌బీఎల్ సీఈవో, వ్యవస్థాపకుడు అజితేష్ కొరుపోలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 7.97 ఎకరాల్లో జీ ప్లస్ 50 అంతస్తులతో మూడు టవర్లలో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు ఆ ప్రాంతంలోనే అత్యంత ఎత్తైన నివాస సముదాయంగా, తొలి పూర్తి గేటెడ్ కమ్యూనిటీగా నిలవనుందని తెలిపారు. ఇందులో 3, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్ల ధరలు రూ.1.99 కోట్ల నుంచి ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. కొనుగోలుదారుల కోసం హ్యాండోవర్ వరకు జీరో ఈఎంఐ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలిపారు. 73.25 శాతం ఖాళీ స్థలం, 74 వేల చదరపు అడుగుల క్లబ్‌హౌస్, 50కి పైగా ఆధునిక సదుపాయాలు ఈ ప్రాజెక్టులో కల్పిస్తున్నట్లు చెప్పారు. సెంట్రల్ హైదరాబాద్‌లో పెద్ద గేటెడ్ కమ్యూనిటీలకు డిమాండ్ ఉన్నప్పటికీ, భూముల కొరత కారణంగా అలాంటి ప్రాజెక్టులు పరిమితమయ్యాయని పేర్కొన్నారు.

చిన్నారి బాబును ఆశీర్వదించిన ఎమ్మెల్యే



తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) గట్టుఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పవన్ వాల్మీకి సోదరుని యొక్క కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ హాజరై చిన్నారి బాబును ఆశీర్వదించారు.చిన్నారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బొమ్మరాజుపల్లి గ్రామ ఉప సర్పంచ్ బోయ తిరుపతి,బోయ వెంకటేష్,బోయ జంగయ్య,శివ యాదవ్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయానికి రూ.25 వేల విరాళం

మూసాపేట్‌కు చెందిన పండుగ నరసింహ, రమేష్ దాతృత్వం



చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి): చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయానికి మూసాపేట్‌కు చెందిన పండుగ నరసింహ, పండుగ రమేష్ రూ. 25 వేల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మల్లన్న స్వామి ఆశీస్సులు దాతల కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

ఆర్టీసీ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి 3వ వార్షికోత్సవ వేడుకలు

అభయ ఆంజనేయస్వామి వేడుకల్లో మిర్యాల ప్రీతం



శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి): మదీనాగూడ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామివారి 3వ వార్షికోత్సవ వేడుకల్లో మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు హాజరైన మిరియాల ప్రీతమ్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ఆర్టీసీ కాలనీ వాసులు, భక్తులు హాజరై వార్షికోత్సవ వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జనరల్ సెక్రెటరీ కిట్టు, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సూర్యనారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ సేవలు అభినందనీయం!

ఢిల్లీలో జాతీయ అవార్డు.. చేవెళ్లలో ఘన సన్మానం



చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి): సామాజిక సేవా రంగంలో ఎర్పుల ఆనంద్ చేస్తున్న కృషి అభినందనీయమని దళిత రత్న అవార్డు గ్రహీత ఇటిక్యాల భిక్షపతి, అన్నారు. ఈ నెల 15న ఢిల్లీలో అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న ఆనంద్‌ను శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత ఇటిక్యాల భిక్షపతి, న్యాయవాది దామరగిద్ద గోపాల్ గౌడ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్, న్యాయ విద్యార్థి ప్రభాస్, మాదారం విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ఆనంద్ నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిరాడంబర జీవనం సాగిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్న ఆయన మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ఆశయాలను సామాజిక కార్యక్రమాల ద్వారా మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడెపు రాము, ఎద్దుమూతి శ్రీనివాస్, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

ఘట్‌కేసర్ సీఐ కిరణ్



ఘట్కేసర్,నవంబర్ 21 (ప్రజా జ్యోతి): ఘట్‌కేసర్,:-పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవుషాపూర్ ఆల్ఫోర్స్ కళాశాలలో ఘట్‌కేసర్ పోలీసులు ఘనంగా యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ కిరణ్ విద్యార్థులు,యువతను ఉద్దేశించి మాట్లాడుతూ...మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్రమైన శారీరక,మానసిక అనర్థాల గురించి వివరించారు.మత్తు పదార్థాలకు బానిసైతే విద్యాభ్యాసం దెబ్బతినడమే కాకుండా,బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు.తోటి వారి ఒత్తిడికి లోనుకాకుండా విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినట్లయితే,భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం,కళాశాల విద్యార్థులందరితో "యాంటీ డ్రగ్ సోల్జర్స్" ప్రతిజ్ఞ చేయించారు.మాదకద్రవ్యాల రహిత,ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో యువత క్రియాశీలక భాగస్వాములు కావాలని సీఐ కిరణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చందానగర్ లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి): చందానగర్, గంగారం చందానగర్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఉదయం నుంచే ఈ మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో నిరుపేదలు,వృద్ధులు, వితంతువులు,భవన నిర్మాణ కార్మికులు,ఆటో డ్రైవర్లు,కూలీలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరికీ కడుపునిండా, ప్రేమతో అన్నప్రసాదం వడ్డించారు.వేడి వేడి అన్నం,పప్పు, కూరలు,పులిహోర, పెరుగన్నంతో పాటు మంచినీటిని కూడా అందించారు. భోజనం చేసిన వారందరూ ఫౌండేషన్ సభ్యులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి అన్నది ఎవరికీ ఉండకూడదనే సంకల్పంతోనే ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆకలి బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునని, అందుకే తన జీవితాన్ని సేవకే అంకితం చేశానని ఆయన భావోద్వేగంతో చెప్పారు.భగవంతుని ఆశీస్సులతో, దాతల సహకారంతో,సభ్యుల కృషితో ఈ సేవా యాత్ర ఇలాగే కొనసాగుతుందని అన్నారు. కేవలం అన్నదానమే కాకుండా,పేద విద్యార్థులకు చదువు, అనారోగ్యంతో బాధపడే వారికి వైద్య సహాయం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం హోప్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. హోప్ ఫౌండేషన్ అంటేనే ఆశ అని, ఆ ఆశను ప్రతి పేదవాడిలో నింపడమే తమ బాధ్యత అని కొండా విజయ్ కుమార్ అన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా జరిగే ఈ అన్నదానానికి స్థానిక ప్రజలు, దాతలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహకరిస్తున్నారని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు,హోప్ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన వితరణలో పాలుపంచుకున్నారు.కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

మ్యాక్ ఫెర్న్ లగ్జరీ గేటెడ్ విల్లా ప్రాజెక్ట్ ప్రారంభం

శ్రీశైలం హైవే కారిడార్‌లోని తుక్కుగూడ, మహేశ్వరం సమీపంలో 15 ఎకరాలలో

శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ మ్యాక్ ప్రాజెక్ట్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవే కారిడార్ వెంబడి తుక్కుగూడ,మహేశ్వరం సమీపంలో రేరా ఆమోదం పొందిన అత్యంత విలాసవంతమైన గేటెడ్ విల్లా కమ్యూనిటీ 'మ్యాక్ ఫెర్న్'ను ప్రారంభించింది. ఈ సందర్భంగా మ్యాక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ స్వచ్ఛమైన,పచ్చని, ఆరోగ్యకరమైన జీవనశైలికి కట్టుబడిన బాధ్యతాయుతమైన డెవలపర్‌గా ఫెర్న్ విల్లాస్ బై మ్యాక్ ప్రాజెక్ట్' ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇరవై ఏళ్ల క్రితమే విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్ ఈ ప్రాంత రూపురేఖలను మార్చకముందే మహేశ్వరంలోని మా ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'బీటీఆర్ గ్రీన్స్' తో విల్లాల అభివృద్ధికి నాంది పలికామన్నారు. ఆరోగ్యమే అసలైన విలాసం అనేది మా సిద్ధాంతం అన్నారు.ఒక ఇల్లు కేవలం నివాస స్థలాలను మాత్రమే కాకుండా స్వచ్ఛమైన గాలి,సూర్యరశ్మి, విశాలమైన బహిరంగ ప్రదేశాలతో పాటు నడక,క్రీడలు,వినోదానికి అవకాశం కల్పించాలన్నారు.మా ప్రాజెక్టులు నాణ్యమైన ఇళ్లతో పాటు కుటుంబం మొత్తానికి సరిపడా వసతులను అందిస్తాయన్నారు.తక్కువ జనసాంద్రత, తక్కువ ఎత్తు గల నిర్మాణ నమూనాను అనుసరిస్తున్నామన్నారు.ప్రస్తుతం మా వద్ద రెండు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. 15 ఎకరాల విస్తీర్ణంలో 109 ప్రీమియం నాలుగు పడక గదుల జీ+2 విల్లాలతో కూడిన గేటెడ్ కమ్యూనిటీ 'ఫెర్న్ విల్లాస్', 38 బొటిక్ జీ+2 విల్లాలతో కూడిన ప్రత్యేక కమ్యూనిటీ 'రోజ్‌వుడ్ విల్లాస్ బై మ్యాక్ ప్రైమ్' కలవన్నారు. వీటితో పాటు 2027లో మరో రెండు ప్రాజెక్టులు రిటైల్ స్పేస్‌లతో కూడిన ఒక లగ్జరీ విల్లా





డెవలప్‌మెంట్, ఒక విల్లా ప్లాటింగ్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అద్భుతమైన కనెక్టివిటీ, విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్, ప్రతిపాదిత భారత్ ఫ్యూచర్ సిటీ తో దక్షిణ హైదరాబాద్ ఒక ప్రధాన అభివృద్ధి కేంద్రంగా ఎదుగుతోందన్నారు. భారతదేశపు మొట్టమొదటి నెట్ జీరో నగరంగా రూపుదిద్దుకుంటున్న భారత్ ఫ్యూచర్ సిటీ ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తోందన్నారు. ఫాక్స్‌కాన్, ఎయిర్‌బస్,బోయింగ్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాంతంలో విస్తరిస్తుండటంతో దక్షిణ హైదరాబాద్‌కు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రకృతి ఒడిలో అత్యంత ప్రశాంతతో ఆధునిక నిర్మాణ శైలిలో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ పదిహేను ఎకరాల విస్తీర్ణంలో 109 బొటిక్ జీ+2 విల్లాలను కలిగి ఉంది. విశాలమైన 'బనియన్ ట్రీ రిట్రీట్' ఎకోసిస్టమ్‌లో భాగంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ దక్షిణ ప్రాంతంలో ఉపాధి, మౌలిక సదుపాయాల కేంద్రాలకు వేగవంతమైన కనెక్టివిటీతో పాటు తక్కువ జనసాంద్రత గల ప్రశాంతమైన జీవనశైలిని కోరుకునే గృహ కొనుగోలుదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌లో 312 నుంచి 427 చదరపు గజాల ప్లాట్ పరిమాణాలతో సుమారు 4,525 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియా కలిగిన విశాలమైన తూర్పు, పడమర ముఖద్వారాల 4 బీహెచ్‌కే + హోమ్ థియేటర్ విల్లాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి నివాసం సమకాలీన లగ్జరీకి అద్దం పట్టేలా తీర్చిదిద్దబడింది. ఇందులో ఇంపోర్టెడ్ మార్బుల్ ఫ్లోరింగ్, ప్రత్యేకమైన వెట్, డ్రై కిచెన్‌లు, 40 అడుగుల వెడల్పు గల అంతర్గత ల్యాండ్‌స్కేప్డ్ అవెన్యూలు ఉన్నాయి. ఇండోర్ బ్యాడ్మింటన్, స్క్వాష్ కోర్టులు, ఫిట్‌నెస్ స్టూడియో, కిడ్స్ ఏరియా, స్విమ్మింగ్ పూల్, గెస్ట్ సూట్‌లు, లైబ్రరీ, కేఫ్, మల్టీపర్పస్ బాంక్వెట్ హాల్స్ వంటి అత్యాధునిక వసతులతో విశాలమైన లైఫ్‌స్టైల్ క్లబ్ హౌస్ (ముప్పై వేల చదరపు అడుగులు) నివాసితులకు అందుబాటులో ఉంటుంది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా పికిల్‌బాల్ కోర్ట్, బాక్స్ క్రికెట్, యాంఫిథియేటర్, పిల్లల ఆట స్థలాలు (చిల్డ్రన్స్ ప్లే జోన్స్), ఇంకుడు గుంతలు ఉన్నాయి. ఆర్ఎఫ్ఐడీ యాక్సెస్, ఏఎన్పీఆర్, సీసీటీవీ నిఘా, సోలార్ ఫెన్సింగ్‌తో కూడిన 24/7 మల్టీ-టైర్ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 14 (తుక్కుగూడ) నుంచి కేవలం ఐదు నిమిషాల ప్రయాణ దూరంలో ఉన్న మ్యాక్ ఫెర్న్ దక్షిణ హైదరాబాద్‌లోని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కారిడార్ మధ్యలో ఉంది. పచ్చని తుమ్మలూరు అర్బన్ ఫారెస్ట్‌ను ఆనుకుని ఉన్న ఈ ప్రాజెక్ట్ నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, ఫ్యూచర్ భారత్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, ఫ్యాబ్ సిటీ, ప్రధాన ఏరోస్పేస్, ఐటీ కేంద్రాలకు అత్యంత సులభంగా చేరుకోవచ్చు.

ఐదుగురు చిన్నారులతో ప్రపంచ రికార్డులు సృష్టించిన డైమండ్ చెస్ అకాడమీ

వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి): చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభను చాటుకుంటూ డైమండ్ చెస్ అకాడమీకి చెందిన ఐదుగురు చిన్నారులను అభినందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. హైదరాబాద్ చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభను చాటుకుంటూ డైమండ్ చెస్ అకాడమీకి చెందిన ఐదుగురు చిన్నారులు సరికొత్త ప్రపంచ రికార్డులను సృష్టించి అందరి దృష్టిని ఆకర్షించారు. కేవలం 3 నుంచి 9 సంవత్సరాల వయస్సులోనే చెస్ రంగంలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి ప్రపంచ రికార్డులు సాధించడం విశేషం అని కొనియాడారు. ఈ ఘనత సాధించిన చిన్నారుల్లో సయాన్ష్ (3 సంవత్సరాలు),ఇషిక (4 సంవత్సరాలు), చైత్ర (7 సంవత్సరాలు),మణి ఆశ్రిత్ (9 సంవత్సరాలు),భాను విహాన్ (9 సంవత్సరాలు) చిన్నారులు అందరు డైమండ్ చెస్ అకాడమీ వ్యవస్థాపకురాలు దివ్య, మసెట్టి,సహ వ్యవస్థాపకురాలు అంకిత గౌడ్ పల్లె పర్యవేక్షణలో,మార్గదర్శకత్వంలో ఈ అరుదైన విజయాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్ సిటీ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెనెసిస్ ఇన్ఫో ఎక్స్,విపాస్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ సంస్థలు





భాగస్వాములుగా వ్యవహరించాయి.ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీష్ గౌడ్ ,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పురుషోత్తం యాదవ్ ,జెనెసిస్ ఇన్ఫో ఎక్స్ సీఈఓ వినయ్ సరికొండ,జాతీయ బీసీ నాయకులు దుండ్ర కుమారస్వామి, ఆదాయపు పన్ను శాఖ అధికారి నరేష్ రెడ్డి,మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ తాహీద్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చిన్నారులను అభినందిస్తూ,ఇంత చిన్న వయస్సులోనే ప్రపంచ రికార్డులు సాధించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచ స్థాయిలో అద్భుత విజయాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. చిన్నారుల విజయానికి కృషి చేసిన అకాడమీ వ్యవస్థాపకురాలు దివ్య ,సహ వ్యవస్థాపకురాలు అంకిత గౌడను ప్రత్యేకంగా అభినందించారు.

ఐదుగురు చిన్నారులు సాధించిన ఈ అసాధారణ విజయం డైమండ్ చెస్ అకాడమీకి మాత్రమే కాకుండా,తెలుగు రాష్ట్రాలకే గర్వకారణంగా నిలిచింది. ఈ విజయం మరెందరో చిన్నారులకు స్ఫూర్తినిస్తూ,భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రేరణగా నిలవనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ గౌస్,రవీందర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్‌ను బాలస్నేహపూర్వక నగరంగా తీర్చిదిద్దేందుకు లిసనింగ్ టు చిల్డ్రన్

చైల్డ్ ఫ్రెండ్లీ సీఎంసి కార్యక్రమాన్ని ప్రారంభించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

హైదరాబాద్,నవంబర్ 21 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిఎంసి, యునిసెఫ్,మహిళా,శిశు సంక్షేమ శాఖ సహకారంతో లిసనింగ్ టు చిల్డ్రన్ -- చైల్డ్ ఫ్రెండ్లీ సిఎంసి'కార్యక్రమాన్ని శనివారం, నవంబర్ 21, 2026న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఘనంగా ప్రారంభించింది. పట్టణ ప్రణాళిక, అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పనలో పిల్లల అభిప్రాయాలు,ఆలోచనలు,సూచనలకు ప్రత్యక్షంగా ప్రాధాన్యత కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరయ్యారు.అతిథులుగా యునిసెఫ్ చీఫ్ ఆఫ్ ఆఫీస్ ఖ్యాతి తివారీ,మహిళా,శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మోతి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంసి కమిషనర్ జి సృజన, ఐఏఎస్, అదనపు కమిషనర్ సుభద్రాదేవి, ఐ ఎఫ్ ఎస్, యునిసెఫ్ ప్రతినిధి ఫిలిప్స్, ప్రాజెక్ట్ డైరెక్టర్ యుసిడి సిబ్బంది, మండల విద్యాధికారి సిఎంసి వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు. ఎనిమిది స్థానిక పాఠశాలలకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. సిఎంసి కమిషనర్ సృజన, ఐఏఎస్ స్వాగతోపన్యాసం చేశారు.అనంతరం అదనపు కమిషనర్ సుభద్రాదేవి, ఐఎఫ్ఎస్ కార్యక్రమం యొక్క లక్ష్యాలు,





ప్రాధాన్యతను వివరించారు. అతిథులు ఖ్యాతి తివారీ,మోతి,యునిసెఫ్ ప్రతినిధి ఫిలిప్స్ ప్రసంగిస్తూ, పిల్లల అవసరాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ పట్టణ పాలన సాగించాల్సిన ఆవశ్యకతను వివరించారు.ముఖ్య అతిథి ఆరెకపూడి గాంధీ ప్రసంగిస్తూ, పిల్లలకు సురక్షితమైన, సమ్మిళితమైన మరియు బాలస్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించేందుకు సీఎంసి చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా యుసిడి అధికారుల ఆధ్వర్యంలో 400 మందికి పైగా పాఠశాల విద్యార్థులతో ప్రత్యేకంగా ముఖాముఖి చర్చ,అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు అల్పాహారంతో పాటు వివిధ రంగుల కాగితాలు, స్కెచ్ పెన్నులు,మూడు రంగుల ప్రత్యేక అభిప్రాయ పెట్టెలను అందించారు.తద్వారా విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలు, ప్రజా ప్రదేశాలు,పౌర సదుపాయాలపై తమ అభిప్రాయాలు, అనుభవాలు,సూచనలను స్వేచ్ఛగా తెలియజేసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సమ్మిళిత,బాలల కేంద్రిత పట్టణ పాలన దిశగా సిఎంసి చేపట్టిన ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. భవిష్యత్తులో పట్టణ ప్రణాళికలు, పౌర సదుపాయాలు, ప్రజా మౌలిక వసతుల అభివృద్ధిలో చిన్నారుల ఆకాంక్షలు,అవసరాలు,సూచనలకు తగిన ప్రాధాన్యత కల్పించేందుకు ఈ కార్యక్రమం పునాది వేయనుంది.పిల్లల అభిప్రాయాలను ఆలకించడం,వారి భాగస్వామ్యానికి విలువనివ్వడం సురక్షితమైన,ఆరోగ్యకరమైన, బాలస్నేహపూర్వక సైబరాబాద్‌ను నిర్మించడం పట్ల సిఎంసి తన నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా పునరుద్ఘాటిస్తోంది.

ఇందిరమ్మ కుటుంబ బీమాతో ప్రతి ఇంటికి ఆర్థిక భద్రత

సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్

అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



కొత్తూరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేస్తున్నామని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో అర్హులైన కుటుంబాలకు సర్పంచ్ బాసు నాయక్ రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించేలా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పథకం ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన కుటుంబ యజమానులకు జీవిత బీమా రక్షణ లభించనుంది. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ఆపద ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య,మాజీ ఎంపీటీసీ రాశుల జంగయ్య, పంచాయతీ సెక్రటరీ మంద కుమార్,వార్డు సభ్యులు దొబ్బల అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో రెట్టింపైన ఐఏజిఇఎస్ భాగస్వామ్య నెట్‌వర్క్



హైదరాబాద్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : ఇండియన్ అసోసియేషన్ ఫర్ గోల్డ్ ఎక్సలెన్స్ అండ్ స్టాండర్డ్స్(ఐఏజిఇఎస్) దేశవ్యాప్తంగా 260కి పైగా నగరాల్లో వెయ్యికిపైగా గుర్తింపు పొందిన ఆభరణాల దుకాణాలతో భాగస్వామ్య నెట్‌వర్క్‌ను విస్తరించినట్లు ఐఏజిఇఎస్ సీఈఓ కౌశలేంద్ర సిన్హా శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో 500 స్టోర్లుగా ఉన్న నెట్‌వర్క్ కేవలం ఆరు నెలల్లోనే రెట్టింపైందని తెలిపారు. పారదర్శక బిల్లింగ్, నైతిక బంగారం సేకరణ, నాణ్యత హామీ, బాధ్యతాయుత వ్యాపార పద్ధతులపై వినియోగదారుల్లో అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. పండుగల సమయంలో వెబ్‌సైట్‌కు రోజుకు 2 వేల మందికి పైగా సందర్శకులు వస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు ఎఇఎ.ఱుపవ్రవం.ఎశీఏ ద్వారా సమీపంలోని గుర్తింపు పొందిన ఆభరణాల విక్రేతల వివరాలు తెలుసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 18003092424 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన



ఘట్కేసర్,నవంబర్ 21 (ప్రజా జ్యోతి): ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థుల కోసం శనివారం రోజున పోలీసుల ఆధ్వర్యంలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ),ఎస్ఐ మరియు ఇతర పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసులు స్టేషన్ పనితీరును విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు.శాంతిభద్రతల పరిరక్షణ,పోలీసుల విధులు,ఆపదలో ఉన్నవారికి తక్షణ సహాయం అందించే విధానం మరియు చట్టాల అమలుపై వారికి సమగ్ర అవగాహన కల్పించారు.అనంతరం పోలీసు అధికారులు విద్యార్థులతో మాట్లాడుతూ...చదువుతో పాటు ఆటలు, క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.క్రీడల వల్ల క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతాయని,తద్వారా విద్యార్థులు సమగ్ర అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం



తలకొండపల్లి/ఆమనగల్లు,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన,ఆమనగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వర్తించే ఆనంద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.ఆనంద్ మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయామని బంధువులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ లోని తన నివాసంలో ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కష్ట సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని,మృతుడి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు.ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఆసుపత్రి కాంట్రాక్టర్ మల్లారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన రూ.20వేల రూపాయలు శనివారం ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులు శేఖర్,మహేష్ లకు అందించారు.ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి ప్రస్తుత కష్ట సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి,కాంట్రాక్టర్ మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కష్టకాలంలో ఆదుకున్నారని భావోద్వేగంతో చెప్పారు.ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా,మాజీ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శీను నాయక్,మండల వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్,శివ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ లో హైడ్రా ఉక్కు పాదం

తొండుపల్లి చెరువు ఎఫ్టీఎల్ లో ఆక్రమణలు కూల్చివేత

నాలుగు ఎకరాలలో ఉన్న ఆక్రమణలను జెసిబిలతో కూల్చివేత

76 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తొండుపల్లి చెరువుకు కంచే ఏర్పాటు





రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండిపల్లి చెరువును హైడ్రా శనివారం కాపాడింది. చెరువులోకి జరిగి ప్రహరీ నిర్మించి.. పచ్చిక బైళ్లతో సామ్రాజ్యాన్ని సృష్టించాలనుకునే వారికి హైడ్రా చెక్ పెట్టింది. 4 ఎకరాల వరకూ చెరువులోకి జరిగి ప్రహరీ నిర్మించి ఆక్రమణలకు పాల్పడితే వాటిని హైడ్రా తొలగించింది. మొత్తం చెరువు విస్తీర్ణం 76 ఎకరాలు కాగా.. ఈ మేరకు చెరువు లోపల వైపు కబ్జాలకు ఆస్కారం లేకుండా హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే 100 గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఇంటిని, ఆ పక్కనే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్డును కూడా నేలమట్టం చేసింది. చెరువు లోపల భాగం నుంచి కబ్జాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న హైడ్రా క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నట్టు నిర్ధారించుకుని చర్యలు చేపట్టింది. స్థానిక ఇరిగేషన్ అధికారుల సమక్షంలో హైడ్రా అధికారులు 1600ల మీటర్ల మేర ఫెన్సింగ్ వేశారు. చెరువుకు చెందిన భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు.

వాటర్ వర్క్స్ జీఎం సంతోష్ కు ధన్యవాదాలు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

ఉప్పల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): సమస్య చెప్పిన వెంటనే స్పందించి పరిష్కరించిన జిఎం సంతోష్ కు ధన్యవాదాలు తెలిపిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉమ్మడి చిలకనగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ శ్రీనగర్ కాలనీలో చాలా రోజుల నుండి వాటర్ పొల్యూషన్ తో ఇబ్బంది పడుతున్న స్ట్రీట్ నంబర్ 1,2,3 వాసులు అధ్యక్షులు ఓం ప్రకాష్ మాజీ కార్పొరేటర్ గీత ప్రవీణ్ కు పొల్యూటెడ్ వాటర్ వచ్చే విషయాన్ని తెలిపిన వెంటనే గీత ప్రవీణ్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కొత్త వాల్ ఏర్పాటు చేసి పొల్యూషన్ వచ్చే విధులలో వెంటనే మరమ్మతులు చేయించమని కోరడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించి కొత్త వాల్స్ పైప్ లైన్ ఏర్పాటు చేసిన జిఎం సంతోష్ కు మేనేజర్ కిష్టయ్య కు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు ఓం ప్రకాష్, సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అంజన్న, ఉపేందర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర్ లైన్మెన్లు మొదలగువారు పాల్గొన్నారు.



చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి

గ్రామాల్లో 5,886 మందికి చుక్కలు వేయనున్న సిబ్బంది

యాచారం బస్టాండ్ వద్ద ట్రాన్సిట్ పాయింట్ ఏర్పాటు



యాచారం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) పోలియో రహిత సమాజం కోసం చిన్నారుల తల్లిదండ్రులంతా తమ చిన్నారుల నిండు జీవితానికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి కోరారు. పీహెచ్సీలో పోలియో చుక్కల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు నేటి నుంచి మూడు రోజుల పాటు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. మొత్తం 5,886 మంది చిన్నారులకి పోలియో చుక్కలు వేసేలా 44 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలియో చుక్కలు పోలియో వైరస్ వ్యాప్తి నియంత్రణతో పాటు, రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని చెప్పారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రయాణంలో ఉన్న వారి సౌకర్యార్థమై ట్రాన్సిట్ పాయింట్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పోలియో కేంద్రాల వద్దకు రాలేని చిన్నారులకు అన్ని ప్రాంతాలలో మొబైల్ టీం బృందాల ద్వారా చుక్కలు వేయనున్నట్లు చెప్పారు.

ఆరుట్ల బుగ్గ జాతర గోడ పత్రిక విడుదల.!

ఇబ్రహీంపట్నం నవంబర్ 21 ప్రజాజ్యోతి: శ్రీశ్రీశ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి, ఆరుట్ల బుగ్గ జాతర గోడ పత్రికను, ఆలయ కమిటీ చైర్మన్ ఆనంగల్ల యాదయ్య, శనివారం విడుదల చేశారు. ఈనెల 24 పౌర్ణమి రోజున ప్రారంభమయ్యే, మంచాల మండలం, ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని, శ్రీశ్రీశ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి, బుగ్గ జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ చైర్మన్ అనంగల్ల యాదయ్య ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచాల మండల పిఎసిఎస్ చైర్మన్ వెదిరె హనుమంతు రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు వెదిరె జ్యోతి రమణ రెడ్డి దసరమోని రమేష్, మనీపాటి వెంకటేష్ , ఎనిధుల సురేష్, సపవత్ లచ్చిరాం, బత్తుల రవీందర్, గ్రామ కార్యదర్శి చిందం శ్రీశైలం, ప్రజాగళం దామర, భూపాల్, ఇందిరమ్మ, కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి, గ్రామ పెద్దలు గుడ్డిమల్లి చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, చిందం ఐలయ్య, పాండాల శ్రీనివాస్, మడపాకుల యాదయ్య, దూసరి రాజు, లొంగారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ బీమా

తలకొండపల్లిలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికల్లో ప్రారంభమైంది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.సంపాదించే వ్యక్తికి ఆపద వస్తే ఆ ఇంటికి భరోసా ఇవ్వడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు.గతంలో కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయేదని,ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకూడదనే ఈ పథకం తెచ్చారని పేర్కొన్నారు.ఈ పథకంలో అర్హులైన ప్రతి ఇంటికి రూ.5 లక్షల రక్షణ లభిస్తుందని,ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.లబ్ధిదారులపై ఎలాంటి భారం పడకుండా 18 నుండి 59 ఏళ్ల లోపు వయసు గల్ల వారు ఈ బీమా పథకానికి అర్హులని సూచించారు.ఈ పథకం నవంబర్ 19 నుండి డిసెంబర్ 18 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు తీసుకుంటారని కొనియాడారు.ఆధార్ కార్డు,రేషన్ కార్డు,మొబైల్ నంబర్ తో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని నాయకులు కోరారు.మండలంలో అర్హులైన ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు.గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సీతారామమ్మ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్త,అజీమ్,డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిడ్,పబ్బతి వెంకటయ్య,జూలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ం

పల్లెకు చేరిన వైద్యం.. జనం నుంచి విశేష స్పందన!

కమ్మెటలో ఉచిత వైద్య శిబిరం.. 315 మందికి పరీక్షలు

61 మందికి మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి రిఫర్





చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయాలనే లక్ష్యంతో చేవెళ్ల మండలం కమ్మెట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ యువ నాయకుడు శశిధర్ గౌడ్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచి ఎం. పద్మమ్మ కృష్ణగౌడ్ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వైద్య బృందం 315 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించింది. అవసరమైన వారికి మందులు పంపిణీ చేసింది. మెరుగైన వైద్య చికిత్స అవసరమైన 61 మందిని ఆస్పత్రికి రిఫర్ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి!

సేవారత్న అవార్డు గ్రహీత లక్ష్మీకాంత్ రెడ్డికి ఘన సన్మానం

గోలి విప్లవ రెడ్డి అభినందనలు



చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి): సమాజానికి అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని, ప్రజాసేవలో నిరంతరం ముందుంటూ మరింత గుర్తింపు పొందాలని తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి విప్లవ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత వనం లక్ష్మీకాంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విప్లవ రెడ్డి మాట్లాడుతూ.. లక్ష్మీకాంత్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. సమాజ అభ్యున్నతికి తనవంతు కృషిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెవుల నర్సింలు పాల్గొన్నారు.

రామంతపూర్ లో ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు

రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు దిటి మల్లయ్య ఆధ్వర్యంలో

ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్





ఉప్పల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): రామంతాపూర్ లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీటి మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పూస రాజు, ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మత్య సహకార రత్న అవార్డు గ్రహీత "కాపర్తి కృష్ణ " వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. రామంతాపూర్ నుండి అంతర్జాతీయ స్థాయి వరకు మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కాపర్తి కృష్ణ చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర అధ్యక్షుడు ధీటి మల్లయ్య పేర్కొన్నారు. మార్పు కోసం ప్రజలకు సాధికారత కల్పించి మత్స్యకార రంగంలో ఆక్వా కల్చర్ రంగాలలో మహిళలకు యువతకు సరైన ఉపాధి అవకాశాలు మెరుగుపరిస్తే తద్వారా గంగపుత్రుల అభ్యున్నతి అవకాశం ఉంటుందని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దిటి మల్లయ్య రామంతపూర్ లో జరిగిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం లో ఉద్ఘటించారు, ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ యువత విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించి భవిష్యత్తులో మంచి అభివృద్ధి పథంలో నిలవాలని, హైదరాబాదు లోని ఉప్పల్ బాగయత్ లో నిర్మిస్తున్న గంగపుత్ర ఆత్మ గౌరవ భవనంలో ఒక బ్లాక్ కు కాపర్తి కృష్ణ పేరు పెట్టాలని ప్రతిపాదించారు, కార్యక్రమంలో అడిషనల్ డిసిపి విజయ నర్సయ్య కస్టమ్స్ అండ్ జి ఎస్ టి అసిస్టెంట్ కమిషనర్ జీకే సత్యనారాయణ టీఎన్జీవో హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీకాంత్ టీ జి ఎస్ ప్రధాన కార్యదర్శి శీలం రాజకుమార్ కే కృష్ణ మహిళా అధ్యక్షురాలు ఏ కే స్వరూప ఉపాధ్యక్షుడు కాపర్తి మోహన్ కృష్ణ అధికార ప్రతినిధి పాక మధుసూదన్ కార్యదర్శి ఏ అశోక్ ఇటుకల సతీష్ టి జి ఎస్ సి కన్వీనర్ కైరం కొండ యాదగిరి రామంతపూర్ గంగపుత్ర సంఘం ప్రతినిధులు పూస సత్తయ్య సత్యనారాయణ కృష్ణయ్య సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

చికిత్స పొందుతున్న నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మల రామస్వామి మరియు తుమ్మల యాదమ్మ మరియు పెద్దుర్ తండా గ్రామ వాసి కేతావత్ గణేష్ లు దేవునిపడకల్ లోని ఆవేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రికి వెళ్లి రామస్వామి,యాదమ్మ,గణేష్ లని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ జగదీష్ ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రామస్వామి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా,ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు కాడమోని శ్రీశైలం,బండి రఘుపతి, రమేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి బీమా.. అందరికీ ధీమా

గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద గుప్తా

అర్హులైన లబ్ధిదారులకు జీవిత బీమా నమోదు పత్రాల పంపిణీ



కొత్తూరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించాలనే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం చరిత్రలో కీలక మైలురాయిగా నిలుస్తుందని గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద గుప్తా అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు జీవిత బీమా నమోదు పత్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడంతో పాటు, అనుకోని ఆపద సమయంలో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం లేదా విపత్కర పరిస్థితి ఎదురైతే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా పేర్కొన్నారు.సాధారణ కుటుంబాలు భవిష్యత్తుపై భరోసాతో జీవించేందుకు ఇటువంటి సంక్షేమ పథకాలు దోహదపడతాయని ఆయన అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సమాజంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.ముఖ్యంగా అర్హులైన కుటుంబాలు పథకంలో నమోదు చేసుకునేలా అధికారులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దీపిక,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రోడ్‌షో -- భారతదేశ భవిష్యత్తుకు శక్తినిస్తున్న ప్రాంతీయ విద్యుత్ రంగం ప్రగతిని ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 20, 2026: ఇండియన్ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (×జుజుహీూ) హైదరాబాద్‌లో జుూజుజ=ూహీూ 2027 ప్రివ్యూ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రాంతంలోని అభివృద్ధి చెందుతున్న విద్యుత్ తయారీ రంగం, భారతదేశంలోని 90 బిలియన్ డాలర్ల విద్యుత్ పరిశ్రమకు అందిస్తున్న సహకారాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. విద్యుత్ సాంకేతికతలు, పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పునరుత్పాదక ఇంధన రంగాల అభివృద్ధిలో హైదరాబాద్ పోషిస్తున్న పాత్రను ఈ కార్యక్రమం హైలైట్ చేసింది. అలాగే, భారతదేశ విద్యుత్ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యత పెరుగుతున్న విషయాన్ని వెల్లడించింది. జుూజుజ=ూహీూ 2027 కోసం ×జుజుహీూ దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఈ ప్రివ్యూ మీట్ నిర్వహించారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యుత్ రంగ ప్రదర్శనకు ప్రాంతీయ భాగస్వాములను అనుసంధానించడం, ఆసక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ప్రపంచ విద్యుత్ పరిశ్రమకు ప్రతిష్ఠాత్మక వేదిక అయిన జుూజుజ=ూహీూ 2027ను ×జుజుహీూ ఫిబ్రవరి 20 నుంచి 24, 2027 వరకు గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో మార్ట్‌లో నిర్వహించనుంది. 'ఖుతీఅవంంఱఅస్త్ర ష్ట్రవ ూశీఫవతీ శీట ×' అనే థీమ్‌తో జరగనున్న ఈ 17వ ఎడిషన్‌లో 1,100కు పైగా ఎగ్జిబిటర్లు, 10 దేశాల పెవిలియన్లు పాల్గొననున్నాయి. 25,000కు పైగా దీ2దీ సమావేశాలు నిర్వహించడంతో పాటు, 25 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన వ్యాపార అవకాశాలు ఏర్పడతాయని అంచనా వేస్తున్నారు. 500 మందికి పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు, 5 లక్షలకు పైగా సందర్శకులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

ఈ ప్రివ్యూ కార్యక్రమంలో ×జుజుహీూ ప్రెసిడెంట్ (ఎలెక్ట్), జుూజుజ=ూహీూ 2027 ఛైర్మన్ హర్తెక్ సింగ్ మాట్లాడుతూ, "భారతదేశ విద్యుత్ మరియు పవర్ రంగ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు పరిశ్రమ ప్రముఖులు, ఆవిష్కర్తలు, వివిధ భాగస్వాములను జుూజుజ=ూహీూ ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. భారతదేశం తన విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తూ, ఇంధన పరివర్తన దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, అర్థవంతమైన చర్చలు, పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈ రంగ అభివృద్ధికి దోహదపడే సాంకేతికతలు, పరిష్కారాలను జుూజుజ=ూహీూ ప్రదర్శిస్తుంది" అని అన్నారు.

జువీ= జజుూ, ×జుజుహీూ సభ్యుడు ఆర్. ప్రకాశ్ మాట్లాడుతూ, "ప్రతి ఎగ్జిబిటర్, కొనుగోలుదారు, సందర్శకుడికి జుూజుజ=ూహీూ ద్వారా స్పష్టమైన వ్యాపార అవకాశాలు, విలువ లభించేలా చూడాలనుకుంటున్నాం. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి పారిశ్రామిక క్లస్టర్‌ను సంప్రదిస్తూ, విద్యుత్ తయారీ రంగంలోని అన్ని విభాగాలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నాం. తద్వారా ఈ అవకాశాలను వారు గరిష్ఠంగా వినియోగించుకునేందుకు సహాయపడతాం" అని తెలిపారు.

పాలీవాటర్ సంస్థ ూూాజ & +జజ వైస్ ప్రెసిడెంట్ ఇంతెయాజ్ సిద్ధిఖీ మాట్లాడుతూ, "భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల నేపథ్యంలో, స్థిరమైన విద్యుత్ వ్యవస్థ నిర్మాణం కోసం పరిశ్రమను జుూజుజ=ూహీూ ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. భాగస్వామ్య దేశంగా జర్మనీ పాల్గొననున్న జుూజుజ=ూహీూ 2027, భారతీయ సామర్థ్యాలను ప్రపంచ అవకాశాలతో అనుసంధానిస్తుంది" అని పేర్కొన్నారు.

భారతదేశం తన విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ, ఇంధన పరివర్తన దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, పరిశ్రమ భాగస్వాములను ఒకచోట చేర్చడం, సాంకేతిక అభివృద్ధిని ప్రదర్శించడం, పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడంలో జుూజుజ=ూహీూ కీలక వేదికగా నిలుస్తోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ ప్రివ్యూ మీట్ వివిధ ప్రాంతాల్లో పరిశ్రమ భాగస్వాములతో అనుసంధానాన్ని విస్తరించడంతో పాటు జుూజుజ=ూహీూ 2027పై అంచనాలను పెంచే దిశగా మరో ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

×జుజుహీూ గురించి

ఇండియన్ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (×జుజుహీూ) భారతదేశంలోని విద్యుత్, పారిశ్రామిక ఎలక్ట్రానిక్స్ మరియు అనుబంధ పరికరాల తయారీదారుల ప్రధాన సంఘం. 1948లో స్థాపించబడిన ×జుజుహీూ, ×ూూ సర్టిఫికేషన్ పొందిన తొలి పరిశ్రమ సంఘం. విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ పరికరాలు, కొత్త మరియు పునరుత్పాదక ఇంధన రంగాలతో సహా మొత్తం విద్యుత్ విలువ గొలుసులోని సంస్థలకు ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది.

జుూజుజ=ూహీూ గురించి

జుూజుజ=ూహీూ అనేది ఇండియన్ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (×జుజుహీూ) నిర్వహించే ప్రధాన ప్రదర్శన. విద్యుత్ ఉత్పత్తి మూలం నుంచి వినియోగదారుడి వరకు విద్యుత్ రంగానికి సంబంధించిన సమగ్ర పరిష్కారాలను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. సాంకేతికత, నూతన ధోరణులు, ఆవిష్కరణలు మరియు భవిష్యత్తు ఇంధన పరివర్తనకు సంబంధించి ప్రపంచాన్ని భారతీయ పరిశ్రమతో అనుసంధానించే వేదికగా జుూజుజ=ూహీూ నిలుస్తోంది.

మరిన్ని వివరాల కోసం: జుూజుజ=ూహీూ 2027 మరియు రాబోయే రోడ్‌షోల సమాచారం కోసం ష్ట్రజుూ://వశ్రీవఎతీఱఎఱ.ఎశీఎ/ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

అప్రమత్తత, అవగాహనతోనే.. నషా ముక్త్ భారత్ సాధ్యం!

డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి


బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి

యువతే దేశానికి తరగని ఆస్తి..

యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలు

డ్రగ్స్‌పై సమాజమంతా సంఘటితంగా పోరాడాలి.. భావితరాలను కాపాడుకోవాలి







మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

నవంబర్ 25, 26, 27 తేదీల్లో నిర్వహించనున్న 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' ర్యాలీని విజయవంతం చేయాలి భావి భారతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలంటే ప్రజల్లో అప్రమత్తత, అవగాహన పెరగడంతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు సమష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ శ్రీనగర్ కాలనీ సత్యసాయి నిగమంలో నిర్వహించిన 'సిటీ కన్వెన్షన్ ఆన్ డ్రగ్స్ ఫ్రీ ఇండియా -- హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' మెగా అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, ప్రముఖ విద్యావేత్త, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పలువురు రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థికంగా, అభివృద్ధి పరంగా ప్రపంచ స్థాయిలో తనదైన గుర్తింపు సాధిస్తోందన్నారు. అయితే దేశ యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మత్తుకు బానిసలుగా మార్చే ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. యువత దేశానికి తరగని ఆస్తి అని, వారి శక్తిసామర్థ్యాలు దేశ ప్రగతికి ఉపయోగపడాల్సిన అవసరం ఉందని అన్నారు.

యువతే లక్ష్యం.. అప్రమత్తంగా ఉండాలి

హర్యానా, ఉత్తరప్రదేశ్ మీదుగా తెలుగు రాష్ట్రాలకు డ్రగ్స్ సరఫరా అవుతున్నాయని, హైదరాబాద్‌లోని బస్తీల నుంచి ఐటీ కారిడార్ల వరకు మత్తు పదార్థాల ప్రభావం విస్తరిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై సమాజం అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు కుటుంబాలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు కీలక పాత్ర పోషించాలని అన్నారు.

నషా ముక్త్ భారత్ సాధనే లక్ష్యం

నక్సలిజం నిర్మూలన దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల మాదిరిగానే డ్రగ్స్ రహిత భారత నిర్మాణం కోసం కూడా సమష్టి కృషి అవసరమని కీర్తిరెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న నషా ముక్త్ భారత్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కలిసికట్టుగా...

యువత మత్తు పదార్థాలకు బానిసలై నేర ప్రవృత్తి వైపు మళ్లకముందే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు అప్రమత్తం కావాలని సూచించారు. యువతలో సరైన ఆలోచనా ధోరణి, సామాజిక బాధ్యత, భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ఒక్క ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని కీర్తిరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో అంబర్‌పేట నుంచి జూబ్లీహిల్స్ వరకు నిర్వహించనున్న 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' ర్యాలీలో ప్రజలు, యువత, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్ లో 47వ క్రీడాదినోత్సవ వేడుకలు

ఉప్పల్,నవంబర్ 21:(ప్రజా జ్యోతి): హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతపూర్ లో 47వ వార్షిక క్రీడాదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల విద్యార్థి నాయకులలు కాశికృష్ణ కొవిద్, కీర్తికృష్ణజ నేతృత్వంలో విద్యార్థిని, విద్యార్థుల కవాతుతో కార్యక్రమం ప్రారంభమైంది. వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖులు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, న్యాయ శాస్త్ర ఆచార్యులు.వి. బాలకిష్టారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం నాలుగు హౌస్ ల విద్యార్థులు క్రమశిక్షణతో, ఆకర్షణీయంగా నిర్వహించిన మార్చ్ పాస్ట్ అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిథి గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులందరూ క్రీడాస్ఫూర్తితో ఆడతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, "చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో ఆడటమే నిజమైన విజయం"అని





అన్నారు.అనంతరం వివిధ వయస్సుల విద్యార్థులకు 100 మీటర్లు, 200 మీటర్లు, రిలే రేసులు,లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో వంటి అథ్లెటిక్ పోటీలు నిర్వహించబడ్డాయి. చిన్నారుల ఫన్నీ రేసులు, పిరమిడ్ ఫార్మేషన్, మాస్ డ్రిల్, యోగా, కరాటే ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. విద్యార్థులు,ఉపాధ్యాయుల మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్, రిలే పోటీలు ఉత్కంఠభరితం గా సాగాయి.వివిధ పోటీలలో విజేతలకు, ఉత్తమ క్రీడాకారులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు, మెడల్స్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని అందజేశారు. ముఖ్య అతిథి ప్రసంగిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న చేస్తున్న యాజమాన్యం వారిని ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి ప్రాచార్యులు డాక్టర్ నల్లారం నరసింహారెడ్డి హెచ్ పి ఎస్ సొసైటీ అధ్యక్షులు గుస్తినోరియా ఉపాధ్యక్షులు మాజీ అధ్యక్షులు ఏ శ్యామ్ మోహన్ పాలకమండలి సభ్యులు జే విక్రం దేవ్ రావు కే అశ్విని కాంతారావు బి సుభాష్ రెడ్డి హెచ్ పి ఎస్ బేగంపేట్ ప్రధానాచార్యులు డాక్టర్ స్కంద్ బాలి తదితరులు పాల్గొన్నారు

వ్యవసాయ యూనివర్సిటీలో 566 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

వ్యవసాయ విద్యార్థుల హర్షం

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు

తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షుడు డా.ఆర్.శ్రీనివాస్



రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వ్యవసాయ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఒకేసారి 566 పోస్టుల భర్తీకి మౌఖిక పరీక్ష ద్వారా నిర్వహించాలని పూనుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ యూనివర్సిటీలో 2018వ సంవత్సరంలో చివరిసారిగా సహాయక ప్రొఫెసర్ల నియామకం జరిగిందని, ఆ తర్వాత గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగ ప్రకటన వెలువరించకపోవడంతో వ్యవసాయ విద్యలో పీహెచ్డీ చేసిన వందలాది మంది స్కాలర్స్ నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రిక్రూట్మెంట్ విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని 566 పోస్టుల కొరకు ఆర్థిక శాఖ ఆమోదం పొందేలా చేసిన వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.నిరుద్యోగ యువత సంఘటితమై వర్సిటీలో జరుగుతున్న ఆందోళనలు, కుట్రలను తిప్పికొట్టాలని, రిక్రూట్ మెంట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసుకునేలా అందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్, నిరుద్యోగ జేఏసి నాయకులు ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో వైద్య చికిత్సకు ?1.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

రామంతాపూర్‌కు చెందిన పందిరి శ్రీనివాస్ రెడ్డి కి ?1,15,000 విలువైన ఎల్ఓసీ మంజూరు.



ఉప్పల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ శాంతినగర్‌కు చెందిన పందిరి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ అంబిలికల్ హెర్నియోప్లాస్టీ శస్త్రచికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆశ్రయించారు.బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య సహాయం అందించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.ఎమ్మెల్యే సిఫార్సు మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ?1,15,000 (ఒక లక్ష పదిహేను వేల రూపాయలు) మంజూరు చేస్తూ,హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం నవంబర్ 19, 2026న ఎల్ఓసీ జారీ చేశారు. ఈ సందర్భంగా మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని రామంతాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు బోసాని పవన్ కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు

నేడే పల్స్ పోలియో

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం



ఉప్పల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ హెచ్ సి ఉప్పల్) పరిధిలో ఈ నెల నవంబర్ 22వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుంది. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ హెచ్ సి), బస్తీ దవాఖానాలు (బీడీకే), ప్రధాన బస్ స్టాప్‌లు, మెట్రో స్టేషన్లు తదితర ముఖ్యమైన ప్రాంతాల్లో పోలియో చుక్కల పంపిణీ కోసం ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పీ హెచ్ సి పరిధిలోని ఆశా కార్యకర్తలు (ఆశ), ఏఎన్ఎంలు (ఏఎన్ఎం) ఇతర ఆరోగ్య సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం జరిగింది. పోలియో చుక్కల పంపిణీ విధానం, కార్యక్రమ నిర్వహణ మరియు ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ఈ కార్యక్రమంలో భాగంగా మరోసారి చుక్కలు వేయించడం అవసరం. తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. డి. సౌశీల్య రాణి విజ్ఞప్తి చేశారు.పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి చిన్నారికి రెండు చుక్కలు--భవిష్యత్తుకు భద్రత!

నిరుపేదలకు అండగా అన్నదానం.. దుప్పట్ల పంపిణీ

సేవా కార్యక్రమంలో పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన మేడ్చల్ ఏసీపీ, అడిషనల్ ఏసీపీ, పేట్ బషీరాబాద్ సీఐ



దూలపల్లి నవంబర్ 21(ప్రజా జ్యోతి) నిరుపేదలకు ఆపన్నహస్తం అందించాలనే సంకల్పంతో నిర్వహించిన అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి మేడ్చల్ ఏసీపీ, అడిషనల్ ఏసీపీ, పేట్ బషీరాబాద్ సీఐ ముఖ్య అతిథులుగా హాజరై పేదలకు అన్నదానం చేయడంతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో నిరుపేదలు ఇబ్బందులు పడకుండా వారికి దుప్పట్లు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసు అధికారులు స్వయంగా దుప్పట్లు తీసుకువచ్చి తమ చేతుల మీదుగా పేదలకు పంపిణీ చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు అధికారులు సేవా కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవడం స్థానికులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, మిత్రులు, వాలంటీర్లకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో సేవాభావం, మానవత్వం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

మొబైల్ అంగన్వాడి వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ సీఎంసి కమిషనర్ సృజన

శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొబైల్ అంగన్వాడీ వాహనాలను సీఎంసి కమిషనర్ జి సృజన అదనపు కమిషనర్ సుభద్ర ,మహిళా,శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మోతీ,యూనిసెఫ్ ప్రతినిధులు ఖ్యాతి,ఫిలిప్,ఎం ఈఓ వెంకటయ్య గార్ల తో కలిసి జెండా ఊపి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలలో 0 నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు, గర్భిణీలకు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించడమే మొబైల్ అంగన్వాడీ వాహనాల ముఖ్య ఉద్దేశ్యం అని, బస్తీ లలో తిరుగుతూ పిల్లలకు పోషక ఆహారం అందించడం జరుగుతుంది అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మొబైల్ అంగన్వాడీ లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను బోధిస్తారు అని,పిల్లలు తల్లులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. టీకాలు పిల్లలకు అవసరమైన వ్యాధి



నిరోధక టీకాలు వేయడంలో సహకరిస్తారు.పోషకాహారం మరియు ఆరోగ్యంపై తల్లులకు అవగాహన కల్పిస్తారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను సమగ్రంగా అందిస్తూ చిన్నారుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. చిన్నారులకు పోషకాహారం అందించేందుకు విద్యా, ఆట వస్తువులు,ఎర్లీ చైల్డ్ కేర్ కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. నర్సరీ విద్య పూర్తి చేసిన చిన్నారులకు ప్రత్యేక సర్టిఫికెట్లు కూడా అందిస్తామన్నారు.



అంగన్‌వాడీ టీచర్లకు ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు.పిల్లలను లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించే బదులు అంగన్‌వాడీల్లో చేర్పించాలని పిఎసి చైర్మన్ గాంధీ సూచించారు. అత్యుత్తమ వాతావరణంలో వారిని తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయగల సామర్థ్యం అంగన్‌వాడీ వ్యవస్థకు మాత్రమే ఉందని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దయ భక్తులందరిపై ఉండాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) 130 – సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ భగత్ సింగ్ నగర్ లోని పోచమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి దయ భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనిల్, ప్రదీప్, కేశవ్, ప్రవీణ్, నందీప్, భరత్, మహేష్, నాని, జగదీష్, సాయి, సంతోష్, గ్రాంట్, వంశీ, వీరారెడ్డి, పవన్, లోకీ, నాగేష్, కుమార్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్ ముదిరాజ్, కొండకళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ ముదిరాజ్ , వేణు ముదిరాజ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

హైడ్రాధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం

రైతుల భూముల్లో కంచే ఏర్పాటు

బఫర్ జోన్ లో నిర్మించిన భారీ షెడ్ల జోలికి వెళ్ళని హైడ్రా

పేదలకు ఒకన్యాయం, పెద్దలకు ఒక న్యాయమా

బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ షెడ్లను కూల్చివేయాలి

పక్షపాత వైఖరి మానుకోవాలంటూ హైడ్రా అధికారులపై ఆగ్రహం

రాజేంద్రనగర్,నవంబర్ 21 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లి లో చెరువు ఎఫ్టీఎల్ బఫర్ జోన్లో అక్రమంలో జరిగాయి అంటూ హైడ్రాధికారులు శనివారం హంగామా సృష్టించి కేవలం రైతులు పంటలు పండించుకున్న భూములకే కంచ ఏర్పాటు చేసి, చెరువు ఎఫ్టీల్, బఫర్ జోన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా విరుద్ధంగా ఇదేచ్ఛగా భారీ చెట్ల నిర్మాణం చేపట్టిన వాటి జోలికి మాత్రం హైడ్రా అధికారులు పోకపోవడంపై స్థానిక నాయకులు రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారుల తీరుపై దుయ్యబట్టారు. రైతుల భూములకు కంచ ఏర్పాటు కానీ భారీ షెడ్ల జోలికి ఎందుకు వెళ్లలేదంటూ స్థానిక నాయకులు రైతులు హైడ్రా అధికారులను, ఇరిగేషన్ అధికారులు నిలదీయడంతో మాకు పైనుంచి ఆదేశాలు వచ్చిన దాని ప్రకారమే తాము నడుచుకుంటున్నామని చెప్పడం రైతులు ,స్థానికులు మరింత ఆగ్రహానికి గురయ్యారు. ప్రభుత్వ హైడ్రాధికారులు రైతులకు నిరుపేదలకు ఒక న్యాయం





బడాబడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అక్రమ నిర్మాణాచారులకు ఒక న్యాయం లా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. ఇప్పటికైనా హైడ్రా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు తొండుపల్లి చెరువు పూర్తి విస్తీర్ణంలోని





బఫర్ జోన్ లో ఉన్న భారీ షెడ్లను కూల్చివేసి హైడ్రా అధికారులు చెరువు బఫర్ జోన్ భూములను స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్

ఇందిరమ్మ కుటుంబం జీవిత బీమా పథకంపై అవగాహన

లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పంపిణీ



యాచారం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): అర్హులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అయ్యవారిగూడ సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ పేర్కొన్నారు. అయ్యవారిగూడ గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు పై అవగాహన, చేయూత పింఛన్ల పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. బీమా పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థికంగా భరోసా ఇచ్చేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బీమా పథకాన్ని నమోదు చేయించుకోవాలని కోరారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా వెసులుబాటు ఇచ్చేలా చేయూత పింఛన్లు తోడ్పాటును ఇస్తాయని పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు, ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ వెంకట మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి -- విద్యార్థులపై ఫీజుల భారం మోపడం సరికాదు: పుప్పాల భాస్కర్

కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దు -- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఇప్పటివరకు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న నేపథ్యంలో, ఆ భారాన్ని విద్యార్థులపై మోపుతూ ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేయడం ఏమాత్రం సమంజసం కాదని సిఎంసీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవితాల్లో స్థిరపడాలని ఆశపడుతున్న విద్యార్థులకు ఈ పరిస్థితి శాపంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి చదువులు పూర్తి చేసి, వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు సాధించినప్పటికీ, కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తమకు వచ్చిన ఉద్యోగ అవకాశాలను సైతం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు అందలేదనే కారణంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేయడం, ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజులను విద్యార్థుల నుంచి వసూలు చేసేందుకు ప్రయత్నించడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. కొంతమంది కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ, ప్రస్తుతం మీరు ఫీజు చెల్లిస్తే, భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం మరియు కళాశాలల మధ్య ఉన్న ఆర్థిక సమస్యలకు విద్యార్థులను బాధ్యులను చేయడం అన్యాయం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నమ్ముకుని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల కుటుంబాలపై మళ్లీ వేలాది, లక్షల రూపాయల అదనపు ఆర్థిక భారం మోపడం వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే అవుతుంది.ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం చెబుతూనే, మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా వారి జీవితాలతో చెలగాటమాడటం సరికాదని అన్నారు. విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల్లో చేరాల్సిన కీలక సమయంలో సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు పడటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని పుప్పాల భాస్కర్ డిమాండ్ చేస్తూ:

1. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
2. ఫీజుల పేరుతో విద్యార్థులపై కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.
3. ఫీజు బకాయిల కారణంగా విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు నిలిపివేయకుండా తగిన చర్యలు తీసుకోవాలి.
4. ఉన్నత విద్యను పూర్తి చేసి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సర్టిఫికెట్లు



అందేలా చూడాలి. 5. పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. విద్యార్థుల చదువు, వారి భవిష్యత్తు, వారి ఉపాధి అవకాశాలు ప్రభుత్వానికి ప్రాధాన్యత కావాలి. ప్రభుత్వ బాధ్యతను విద్యార్థులపైకి నెట్టడం మానుకోవాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని పుప్పాల భాస్కర్ డిమాండ్ చేశారు.

ఆకలి తీర్చడమే అసలైన సేవ!

హనుమాన్ ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ

కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి





చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి): అన్నదానం అన్నింటికంటే గొప్ప దానమని, ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం ఎంతో పుణ్యకార్యమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి అన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని చాటుకోవచ్చని పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద కౌన్సిలర్ దూత మల్లేష్, గూడూరు మహేష్, పెద్దోళ్ల గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. అన్నదానం ద్వారా లభించే సంతృప్తి మరే దానితోనూ పోల్చలేమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైన రీతిలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, పెద్దోళ్ల దయాకర్, కురువ మంగమ్మ మల్లేష్, బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి, అత్తెలి మనిషా అనంత్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, పైండ్ల మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాన్ పాషా ఫరిన్ ఖదీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారంతా ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నేలపాటి రామారావు

ఎల్బీనగర్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో అర్హులైన ప్రజల కోసం రేపు ఉదయం 10 గంటల నుంచి కమ్యూనిటీ హాల్‌లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నేలపాటి రామారావు తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉండి అర్హుల వివరాలను నమోదు చేయడంతో పాటు దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

రూ.1.25 కోట్లతో శ్రీరాంనగర్, ఎన్టీఆర్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యం..
కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) గాజులరామారం సర్కిల్ రోడ్ మేస్త్రీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, ఎన్టీఆర్ నగర్‌లలో రూ. 1.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల, రెసిడెన్షియల్ పాఠశాల, ఆసుపత్రి వంటి కీలక అభివృద్ధి సంస్థలను తీసుకువచ్చానని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా అవి పక్క నియోజకవర్గానికి తరలిపోయాయని విమర్శించారు. తన హయాంలో సుమారు 40 వేల మందికి పెన్షన్లు మంజూరు చేయించానని, అనంతరం 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయించలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 6,600 చేయూత పెన్షన్లు అందించడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.గాజులరామారం సర్వే నంబర్ 307లో ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నాయకులు విక్రయించి, నిరుపేదలకు అమ్మి వారిని నేడు రోడ్డున పడేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక స్థాయి ప్రస్తుత ఎమ్మెల్యేకు లేదని అన్నారు. కేసీఆర్ బొమ్మను చూపించి విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ఎమ్మెల్యేగా గెలిచారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ మరియుస్థానిక డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్ కాంగ్రెస్ నాయకులు డిసిసి సెక్రెటరీ బుచ్చిరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ జిమ్మి దేవేందర్, పున్నారెడ్డి, రషీద్, ఐలయ్య, సలీం, బలరాం,రఘు,రజాక్, కాలనీ వాసులు నాగభూషణం,వెంకటేష్, నరసింహ,సాయి ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్ మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మొబైల్ చోరీపై అనుమానం.. మహిళ హత్య

రూ.45 వేలు బదిలీ వ్యవహారంలో వివాదం
పదునైన ఆయుధంతో దాడి.. నిందితుడి కోసం పోలీసుల గాలింపు



చేవెళ్ల నవంబరు 21(ప్రజా జ్యోతి): మొబైల్ ఫోన్ చోరీ, బ్యాంకు ఖాతా నుంచి నగదు బదిలీ వ్యవహారంలో తలెత్తిన వివాదం ఓ మహిళ హత్యకు దారితీసింది. చేవెళ్లలోని ఫరా కళాశాల ఎదురుగా రేకుల ఇంటి సమీపంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. భక్తుల గురువులు (45) ఎనిమిది నెలలుగా చేవెళ్లలో సెంట్రింగ్ పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. ఆయనతో పాటు ప్రకాశం జిల్లా వెలుగోడు మండల్ కు చెందిన నర్సింహ, అతని భార్య పద్మ (28--30), కెతావత్ శివ శంకర వరప్రసాద్ నాయక్ అలియాస్ శివ కూడా అక్కడే ఉంటున్నారు. ఈ నెల 20న గురువులుకు చెందిన సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో పాటు, ఆయన బ్యాంకు ఖాతా నుంచి మరో ఖాతాకు రూ.45 వేలు బదిలీ అయినట్లు గుర్తించారు. దీంతో శివపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై గురువులు, పద్మ శనివారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. విచారణలో శివ ఫోన్ తీసుకుని, దాని ద్వారా నగదు బదిలీ చేసినట్లు అంగీకరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫోన్ తిరిగి ఇస్తానని చెప్పడంతో ముగ్గురూ నివాస ప్రాంతానికి వెళ్లారు. ఫోన్ దాచిన ప్రదేశం వద్ద శివ.. తనపై పోలీసులకు అనుమానం వ్యక్తం చేయడంపై వారితో వాగ్వాదానికి దిగాడు. ఈ సమయంలో గురువులు ద్విచక్రవాహనం తీసుకురావడానికి వెళ్లారు. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూడగా పద్మ మట్టి కుప్పల వద్ద రక్తపు గాయాలతో పడి ఉంది. ఛాతీ, ఎడమ చెవి, ఎడమ చేతి సమీపంలో పదునైన ఆయుధంతో దాడి చేసిన గాయాలున్నాయి. ఆమె అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. శివ అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.సమాచారం అందుకున్న చేవెళ్ల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. నిందితుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, చెత్త సేకరణ సమస్యల పరిష్కారం

మైక్యూర్ యాప్, ఎక్స్(ట్విట్టర్), సర్కిల్ కార్యాలయం ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి

ఈ నెల చివరి నుంచి ప్రతిరోజూ ఒక వార్డులో పర్యటన

సంబంధిత శాఖల అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులోకి

ప్రజలకు అందుబాటులో: ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి



కూకట్‌పల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):- ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందనకు కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలోని కాలనీలు, బస్తీల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, చెత్త సేకరణతో పాటు ఇతర మౌలిక వసతుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఫిర్యాదుల స్వీకరణకు పలు వేదికలు:

ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలను తెలియజేసేందుకు పలు మార్గాలను అందుబాటులో ఉంచినట్లు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. మైక్యూర్ యాప్‌లో సిటిజెన్ లాగిన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, ఇ (ట్విట్టర్) వేదికగా కూడా సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ కార్యాలయంలోని ఇన్వర్డ్ విభాగంలో రాతపూర్వక దరఖాస్తులు సమర్పించవచ్చని ఆమె పేర్కొన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ప్రజావాణిలో ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. ఈ మార్గాల్లో అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

ప్రతిరోజూ ఒక వార్డులో పర్యటన:

ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఈ నెల చివరి నుంచి ప్రతిరోజూ ఒక వార్డును సందర్శించే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల ద్వారా పరిష్కార చర్యలు చేపడతామని వివరించారు.

అధికారుల వివరాలు ప్రజలకు అందుబాటులో:

ప్రజలు తమ సమస్యలకు సంబంధించి సరైన అధికారులను నేరుగా సంప్రదించేందుకు వీలుగా టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, రెవెన్యూ తదితర విభాగాలకు చెందిన అధికారుల పేర్లు, హోదాలు, ఫోన్ నంబర్ల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. దీనివల్ల ఫిర్యాదులు నేరుగా సంబంధిత అధికారులకు చేరడంతో పాటు సమస్యల పరిష్కారంలో జాప్యం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు:

సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా జరిగే నిర్మాణాలు, రహదారులు, ప్రజా స్థలాల ఆక్రమణలపై అందే ఫిర్యాదులను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే అక్రమ కార్యకలాపాల విషయంలో నిబంధనల మేరకు వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యం:

సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి బస్తీలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ప్రజల సూచనలు, ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సమస్యల తీవ్రత, అత్యవసర పరిస్థితులను బట్టి పరిష్కార చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

రేపు మండల స్థాయి సమావేశం

.ఎంపీడీవో రాధారాణి



యాచారం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సర్పంచులు మండల స్థాయి అధికారులందరి భాగస్వామ్యంతో ప్రతి 45 రోజులకు ఒకసారి మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాధారాణి చెప్పారు. రేపు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు మండల స్థాయి సమావేశం జరగనున్నట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలకు సంబంధించిన అజెండా అంశాలతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు. అదే విధంగా మండల స్థాయి అధికారులంతా తమ శాఖలకు సంబంధించిన తాజా పురోగతి నివేదికలతో అవసరమైన రికార్డులతో సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు.

కనకమామిడిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ ఫలాలు
రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారుల్లో ఆనందం
కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి



మొయినాబాద్: నవంబర్ 21 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల అమలులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో సుమారు 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, కురువ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంశీధర్ రెడ్డి, విక్రమ్, రఘురామ్ రెడ్డి, రేషన్ డీలర్ అనంత్ రెడ్డి, చిన్న ఈరని రాజు, కారోబార్ రాంరెడ్డి, కుంటి బాబు, సందీప్, శేఖర్ తదితరులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు,

ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని పరామర్శించిన సిఐటియు నాయకులు



తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు మండలంలో గత మూడు రోజుల క్రితం రెండంతస్తుల భవనంపై పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి గాయపడిన తలకొండపల్లి మండల సెంట్రింగ్ మండల అధ్యక్షులు ఏం.గోపాల్ ను సిఐటియు అనుబంధ సంఘం భవన నిర్మాణ మండల కమిటీ నాయకులు శనివారం పరామర్శించారు.ఈ ప్రమాదంలో ఆయన రెండు చేతులు, హశరీరంలోని లోపలి భాగంలో కొన్ని ఎముకలు విరిగాయాయనీ వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆయన ఆవేరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా నాయకులు గోపాల్ ను పరామర్శించి వెల్ఫేర్ బోర్డు ద్వారా ఆయనకు ఏన్ని ప్రయోజనాలు వర్తిస్తాయో వివరించారు.ధైర్యంగా ఉండాలని ఆయనకు,ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి రమేష్,మండల కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య,బిసిడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు జే.పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నూతన ఏఎస్ఓగా వాణి భవాని బాధ్యతల స్వీకరణ



ఉప్పల్ నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ఉప్పల్ నూతన ఏఎస్ఓ గా వాణి భవాని నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనుమతులు లేవు.. బోర్లు వేయనివ్వం!.. అనుమతులు లేకుండా తవ్వితే కఠిన చర్యలు తప్పవు! మేడిపల్లి ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి హెచ్చరిక!

అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీలో అక్రమ బోర్ల తవ్వకాలపై అధికారుల చర్యలు!

బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి: బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా బోర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని మేడిపల్లి మండల ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి హెచ్చరించారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బొల్లిగూడెం ప్రధాన రహదారి సమీపంలో, బచ్పన్ స్కూల్ వద్ద ఉన్న అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేస్తున్నారన్న సమాచారం ఎమ్మార్వోకు అందింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన తన సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించి బోర్ల తవ్వకాలను నిలిపివేయించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా బోర్లు వేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు బోరు వేసుకోవాలి అనుకున్న వారు ముందుగా సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా బోర్లు వేస్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు నిబంధనలు పాటించాలని, అక్రమ బోర్ల తవ్వకాలపై అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మార్వో సూచించారు.



ధైవ విగ్రహాల సేకరణ

సంప్రదాయబద్ధంగా ఉద్వాసన పూజలు
పర్యావరణ పరిరక్షణకు వినూత్న చర్యలు

కూకట్‌పల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):-వినాయక చవితి తదితర పండుగల సందర్భంగా పూజలందుకున్న దైవ విగ్రహాలను గౌరవప్రదంగా సేకరించి, సంప్రదాయబద్ధంగా ఉద్వాసన పూజలు నిర్వహించే కార్యక్రమాన్ని ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్, 248వ వార్డులో శనివారం డీసీ చాముండేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టారు .వెంకటేశ్వర నగర్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో సేకరించిన విగ్రహాలకు ఫ్రేమ్‌లను తొలగించే ముందు ప్రత్యేకంగా ఉద్వాసన పూజలు నిర్వహించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, దైవ విగ్రహాలను మర్యాదపూర్వకంగా నిర్వహించేలా కార్యక్రమాన్ని





చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను, సూచనలను అధికారులకు తెలియజేశారు. ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీసీ చాముండేశ్వరి తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ సాధ్యమనే సందేశంతో ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. శంకర్, గణేష్,ఏఈఈ బాన్సీ పాటిల్,శానిటరీ జవాన్ కె.కుమార్,వార్డు ఇంచార్జి చైతన్య ప్రకాష్ మాల్యాల,ఇతర పారిశుధ్యకార్మికులు ,పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యెన్కెపల్లిలో వీధి కుక్కల బెడద. ప్రజలకు తప్పని ఇబ్బందులు

చిన్నారులు, వృద్ధుల భద్రతపై స్థానికుల్లో ఆందోళన
కుక్కల నియంత్రణకు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి

మొయినాబాద్: నవంబర్ 21 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి 9వ వార్డులో వీధి కుక్కల బెడదతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎర్రికుక్కలు గుంపులుగా వీధుల్లో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి నెలకొంది. గ్రామానికి చెందిన జెల్లెల్ల మల్లేష్ మూడేళ్ల కుమార్తె ఇంటి బయట ఆడుకునే సమయంలో వీధి కుక్కల సంచారంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. చిన్నారులపై కుక్కలు దాడి చేస్తాయేమోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు కలిసి ఒక వీధి కుక్కను చంపినట్లు స్థానికులు తెలిపారు. వీధి కుక్కల బెడద







కారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇంటి ముందు ఆడుకునే చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. జంతు సంక్షేమ నిబంధనలకు అనుగుణంగా కుక్కలకు ఎలాంటి హాని కలగకుండా వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు,

శంషాబాద్ విమానాశ్రయంలో భారీ బంగారం పట్టివేత



రూ.1.37 కోట్ల విలువైన బంగారం, ఇద్దరు అరెస్ట్
డిఆర్ఐ అధికారుల తనిఖీలో 1049 గ్రాముల విదేశీ బంగారం సీజ్

రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు భారీ బంగారం అక్రమ రవాణాను భగ్నం చేశారు.

డిఆర్ఐ అధికారులకు వచ్చినపక్కా సమాచారంతో మంగళవారం దుబాయ్ నుండి మస్కట్ మీదుగా హైదరాబాద్ వచ్చిన ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా ట్రాలీ బ్యాగ్‌లోని వాలెట్‌లో దాచి ఉంచిన 9 విదేశీ బంగారు బిస్కెట్లను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బంగారం బరువు 1049.76 గ్రాములు, 24ఖ / 999 స్వచ్ఛతతో ఖాజు మార్కింగ్ కలిగి ఉంది. దీని విలువ సుమారు రూ. 1.37 కోట్లుగా అంచనా. విచారణలో బయట టెర్మినల్ వద్ద వేచి ఉన్న మరో వ్యక్తికి ఈ బంగారాన్ని అందజేయాల్సి ఉందని తేలింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు రిసీవర్‌ను కూడా అరెస్ట్ చేశారు.చెల్లుబాటు అయ్యే దిగుమతి పత్రాలు లేకుండా అక్రమ రవాణాకు యత్నించినందుకు కస్టమ్స్ చట్టం, 1962 కింద బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రయాణికుడు, రిసీవర్ ఇద్దరినీ కస్టమ్స్ చట్టం ప్రకారం అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.



అంజిబాబు సేవలు అభినందనీయం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మంత్రికి "గురుదక్షిణ" కవితా సంకలనాన్ని అందజేసిన ఫౌండేషన్ సీఈవో నాగుల అంజిబాబు.

భవిష్యత్తులో అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆశీస్సులు.

?కూకట్ పల్లి,నవంబర్ 21,(ప్రజా జ్యోతి):- సమాజ సేవా కార్యక్రమాలతో పాటు సాహిత్య, జర్నలిజం రంగాలను ప్రోత్సహిస్తున్న 'అంజిబాబు ఫౌండేషన్' కృషిని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. శనివారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో అంజిబాబు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీఈవో నాగుల అంజిబాబు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ?ఈ



సందర్భంగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "గురుదక్షిణ" కవితా సంకలనాన్ని ఆయన చేతుల మీదుగా మంత్రికి బహూకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవతో పాటు ఇలాంటి సాహితీ కార్యక్రమాలకు అండగా నిలుస్తున్న అంజిబాబు ఫౌండేషన్ చొరవను కొనియాడారు. భవిష్యత్తులో అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు చేరువ కావాలని నాగుల అంజిబాబును మంత్రి ఆశీర్వదించారు. ?అలాగే జర్నలిజం విద్యార్థులు మంచి పుస్తకాలను తీసుకురావడం శుభపరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్,సోషల్ మీడియా విస్తరిస్తున్న నేటి రోజుల్లో వార్తా నిర్వహణ, రచనా నైపుణ్యాలు కలిగిన సుశిక్షితులైన జర్నలిస్టుల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మంచి రచనలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని చెబుతూ, ఈ కవితా సంకలన రూపకల్పనలో కృషి చేసిన సంపాదకులు కొండూరి కోటి బాబు, ఎస్. కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సీనియర్ ఫ్యాకల్టీ, రచయిత్రి డాక్టర్ షేక్ హసీనా రచించిన పలు పుస్తకాలను మంత్రి శ్రీనివాసరెడ్డికి అందజేశారు.

తలకొండపల్లి గ్రామ అభివృద్ధి దిశగా మరో ముందడుగు





తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయి.గ్రామంలో రద్దీ పెరగడం,వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో రోడ్డు విస్తరణ అవసరమని గ్రామస్తులు ఎంతో కాలంగా కోరుతున్నారు.ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులకు గతంలో శ్రీకారం చుట్టారు.అయితే విస్తరణలో భాగంగా కొందరి ఇండ్లు అడ్డుగా ఉండటంతో పనులు ముందుకు సాగలేదు.ఈ విషయాన్ని సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ స్వయంగా పరిశీలించారు.సర్పంచుల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన అడ్డుగా ఉన్న ఇంటి యజమాని దోర్నాల శ్రీనివాస్ రెడ్డితో సామరస్యంగా మాట్లాడి,గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు.గ్రామ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని దోర్నాల శ్రీనివాస్ రెడ్డి అంగీకరించడంతో రోడ్డు విస్తరణ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.సర్పంచ్ స్వయంగా దగ్గర ఉండి పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నారు.దీంతో సమస్యలు తొలగిపోయి రాకపోకలు మరింత సులభం అవుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ చూపుతున్న చొరవను,సహకరించిన దోర్నాల శ్రీనివాస్ రెడ్డిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

బోయినపల్లిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

. 11 కేవీ ఫీడర్ల నిర్వహణ పనులు.. రెండు విడతల్లో విద్యుత్ నిలిపివేత

బోయినపల్లి, నవంబర్ 21.(ప్రజా జ్యోతి): బోయినపల్లి సిటీ--6 పరిధిలోని ఐడీపీఎల్ ప్రాంతంలో 11 కేవీ విద్యుత్ ఫీడర్లకు సంబంధించి అత్యవసర నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబర్ 22 (ఆదివారం) ఆయా ప్రాంతాల్లో నిర్ణీత సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు, సమయాలు..

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు: ఐడీపీఎల్, ఎస్.ఎస్. బాలానగర్, బిగ్ బాస్కెట్, ఏజే పాలిమర్స్, టిబ్కో, సుదర్శన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు: సమతానగర్, శిల్పా ప్లానెట్స్, విజయలక్ష్మి ఇంజినీరింగ్ వర్క్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది.చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల దృష్ట్యా వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అత్యవసర నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని బోయినపల్లి సిటీ--6 అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ కోరారు.

అప్పాజీ గూడ19వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన
ఎంపీ ల్యాడ్స్ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మొయినాబాద్: నవంబర్ 21 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర



సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజు, మాజీ ఎమ్మెల్యే రత్నం, మున్సిపల్ కమిషనర్, 19వ వార్డు కౌన్సిలర్ కళ్లెంల జగపతి బాబు, 1వ వార్డు కౌన్సిలర్ చదువు శ్రీలత రాంచందర్, 20వ వార్డు కౌన్సిలర్ గునుగుర్తి శిరీష కిరణ్ కుమార్, 21వ వార్డు కౌన్సిలర్ గౌర అనసూయ నరసింహ, 26వ వార్డు కౌన్సిలర్ మమత మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, 19వ వార్డు ప్రజలు, మున్సిపల్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ రైతు,కార్మిక, వ్యతిరేక విధానాలపై జరుగుతున్న ఛలో డిల్లీ జయప్రదం చేయండి!

ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం ఉద్యమించండి!!

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శి యు. బుగ్గప్ప,ఎం. వెంకటయ్య



యాలాల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి ఈరోజు యాలాల మండల కేంద్రం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ....

డిసెంబర్ 1, 2, 3 తేదీలలో ఢిల్లీలో మార్చ్ నిర్వహించాలని జఒఖ పిలుపునిచ్చింది. కార్మిక హక్కుల పరిరక్షణ, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, ప్రైవేటీకరణకు వ్యతిరేకత, ఉపాధి హామీ, సామాజిక న్యాయం, ఓటు హక్కుల పరిరక్షణ వంటి కీలకమైన డిమాండ్లతో ఈ ఢిల్లీ మార్చ్ నిర్వహించడం జరిగింది అని అన్నారు.వీ+చీ=జు+కూ కార్మికులతో సహా పెద్ద సంఖ్యలో కార్మికులు ఢిల్లీ మార్చ్‌లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను, వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోంది. కార్మికుల హక్కులను క్రమపద్ధతిలో నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికవర్గ దోపిడీని మరింత తీవ్రతరం చేస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో, దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మిలిటెంట్ పోరాటాలను బలోపేతం చేయడానికి, కార్మికవర్గ ఐక్యతను మరింత సంఘటితం చేయడానికి, ముఖ్యంగా ఓటు హక్కుల పరిరక్షణతో సహా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి జఒఖ నిర్వహిస్తున్న ఢిల్లీ మార్చ్ ఒక ముఖ్యమైన కార్యక్రమం.

వ్యవసాయ కార్మికుల సంఘంగా ఈ ఐక్య పోరాటాన్ని బలోపేతం చేయడంలో మనకు కీలకమైన బాధ్యత ఉంది. అన్ని రాష్ట్ర కమిటీలు నిర్ణయించిన కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. అన్ని స్థాయిల్లో మన సంఘాన్ని సమీకరించి, పూర్తి అంకితభావంతో పనిచేస్తూ ఢిల్లీ మార్చ్‌ను విజయవంతం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి. చంద్రప్ప, సతీష్, సత్తయ్య, లాలప్ప, రఘు రాం, ఉన్నారు..

ఉప్పల్ బాగాయత్‌లో ఘనంగా లక్ష దీపోత్సవం

అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ఉప్పల్ బాగాయత్ కమిటీ హాల్ ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవ కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి దైవ ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్తీక మాసంలో లక్ష దీపోత్సవం నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయ విలువలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

లక్ష దీపాల వెలుగులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఇంతటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న మేకల మధుసూదన్ రెడ్డి దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టేకులపల్లి లో అరులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకోవాలి

ప్రతి ఒక్కరూ జీవిత బీమా చేయించుకోవాలి..

టేకులపల్లి సర్పంచ్ బండి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు



మోమిన్ పెట్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హత పొందిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సూచనల మేరకు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బండి విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేర్చుకునే అవకాశం కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ జీవిత బీమా ప్రాధాన్యతను గుర్తించి బీమా చేయించుకోవాలని కోరారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో జీవిత బీమా ఉపయోగపడుతుందని వివరించారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తు, ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకొని అర్హతకు అనుగుణంగా బీమా పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వారికి అవసరమైన సహకారం అందించేందుకు గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని సర్పంచ్ బండి విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రతీ కుటుంబానికి ఆర్థిక భరోసా

పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు

ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాం

తాండూరు ఎమ్మెల్యే బీఎంర్



తాండూరు నవంబర్ 21 ప్రజా జ్యోతి :- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి హార్థిక భరోసా కల్పించే విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు మండలంలోని మల్కాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకంలో చేరెందుకు రేషన్ కార్డు కలిగిన అన్ని కుటుంబాల లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎస్ పండరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ జీవిత భీమా పథకం అమలుకు సంబంధించిన అర్హతలు, నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ 5 లక్షల బీమా భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించగలిగామని చెప్పారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుధీర్, ఎంపీడీవో విశ్వప్రసాద్, పీఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు రవి సిందే, రఘునందన్ రెడ్డి, మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పనాదిరోడు పనులు ప్రారంభం

మైల్వార్ టవర్ నుండి అంబా బాయ్ వరకు

గ్రామస్తులు సంతోష వ్యక్తం చేశారు

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి

గ్రామ సర్పంచ్ సీమసుల్తానా ఖాళీద్





బషీరాబాద్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం ఎయిర్టెల్ టవర్ నుండి పనాది రోడ్ అంబా బాయ్ వరకు సర్పంచ్ సీమ సుల్తానాఖాళీద్ సొంత నిధులతో మెటల్ రోడ్డు పనులకు శనివారం జెసిపికి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో సర్పంచ్ సీమ సుల్తానా ఖాళీద్ ఉప సర్పంచ్ తమన్నా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గతంలో ఈ టవర్ నుండి బషీరాబాద్ వెళ్లే ఎక్కాయి మూలమలుపు వరకు నడుచుకుంటూ వెళ్ళేది అట్టి రోడ్డు మొత్తం గ్రామం వాటర్ వచ్చి అటు సైడు వెళ్లలేకపోయాము ఎన్ని ఎకరాల్లో సాగు భూమి ఉంది వెళ్లడానికి రైతులకు ఇబ్బందిగా ఏర్పడింది ఇప్పుడు సొంత ఖర్చులతో సర్పంచ్ పానాదిరోడుకు పనులు ప్రారంభించినందుకు గ్రామస్తులు కూడా సంతోష వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి ఈ పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే ద్వారా నిధులు మంజూరు చేసుకొని ఇంకా గ్రామ అభివృద్ధి చేయాలని గ్రామస్తులు తెలిపారు. గ్రామ అభివృద్ధి ఎటువంటి ఇంకా పానాదిరోళ్లకు ఎమ్మెల్యే ద్వారా నిధులు తీసుకువచ్చి మా గ్రామాన్ని బషీరాబాద్ మండలంలోని అభివృద్ధి గ్రామంగా నిలుస్తామని సర్పంచు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తమన్నా, మున్నూరు భీమప్ప, మమ్మద్ జఫర్, యాకంబరి, రాజు, ఎంకప్ప, మాణిక్యప్ప గ్రామ రైతులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

ఆడపిల్లల పెళ్లిళ్లు భారం కాకూడదనే

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం

131 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

రూ1కోటి ,31లక్షల15వేల196 రూపాయల నగదు జమ

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





తాండూరు నవంబర్ 21 ప్రజా జ్యోతి:- కుటుంబ పెద్దకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా వివాహమైన తదుపరి ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారుడి ఖాతాకి రూ లక్ష 116 రూపాయల పెళ్లి కానుకగా అందించడం జరుగుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. తాండూరు మండలం తో పాటు పట్టణంలోని 131 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా రూ 1 కోటి 31 లక్షల15 వేల ,196 రూపాయల నగదును బ్యాంకులో జమ చేయడం జరిగిందన్నారు. ఆడబిడ్డ పుట్టగానే భారంగా చూసే ఈరోజుల్లో సంతోషించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాన్ని నిర్విరామంగా అమలు చేస్తుందన్నారు.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్నయ్యగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ విధమైన మధ్యవర్తితోము లేకుండా నేరుగా లబ్ధిదారుడి ఖాతాకు జమ చేసే విధంగా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఎంతోమంది ఆడబిడ్డల తల్లిదండ్రులకు సంతోషాన్ని నింపిన పథకమే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజా బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కరణ్ కోట్ సర్పంచు రాజ్ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం






చౌడాపూర్ మండలం (ప్రజా జ్యోతి) నవంబర్ 21 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నక్కపోతు అరుణ--యాదయ్య దంపతులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏలపాటి అశోక్ కుమార్ హాజరై నూతన గృహంలోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని అన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భరోసా,భద్రత కల్పిస్తుందని పేర్కొంటూ అరుణ--యాదయ్య దంపతులు నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏలపాటి అశోక్ కుమార్,గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,ఏఈ నాగార్జున,పంచాయతీ కార్యదర్శి సురేందర్,ఆత్మ కమిటీ డైరెక్టర్ సలీం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాము,పీఏసీఎస్ డైరెక్టర్లు దామోదర్ రెడ్డి,చెన్నయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మన్నం,శ్రీను,యాదయ్య,వార్డు సభ్యుడు కృష్ణతో పాటు గ్రామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులే అధికారులై.. ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 21 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేగా షేక్ రియాన్,కలెక్టర్గా సుమయ్యా,డీఈఓగా షణ్ముఖప్రియ,డిప్యూటీ డీఈఓగా పల్లవి,సర్పంచ్గా రఘుపతి,ఎంఈఓగా కృష్ణ,ప్రధానోపాధ్యాయులుగా వంశీ తదితర విద్యార్థులు వివిధ హోదాల్లో వ్యవహరించారు.ఆయా పదవుల విధులు,బాధ్యతలను నిర్వహిస్తూ ప్రభుత్వ పరిపాలనా విధానాలు,అధికారుల పనితీరుపై తమ అవగాహనను ప్రదర్శించారు.విద్యార్థులు అధికారులుగా వ్యవహరిస్తూ పాఠశాల నిర్వహణ,విద్యా వ్యవస్థ, క్రమశిక్షణ,విద్యార్థుల సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూ తమ బోధనా నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి చౌడాపూర్ గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు.వివిధ పాత్రల్లో విద్యార్థులు చూపిన ప్రతిభను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ,ప్రభుత్వ పాలన,అధికారుల విధులు,బాధ్యతలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని,భవిష్యత్తులో మంచి పౌరులుగా,బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

మైలారం గ్రామంలో పట్టుబడిన కొండచిలువ..



మహమ్మదాబాద్ రిజర్వ్ ఫారెస్ట్‌లో విడుదల

పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా దోమ మండలం మైలారం గ్రామంలో కొండచిలువ పట్టుబడింది. గ్రామానికి చెందిన బోయిని నర్సింహులు ఇచ్చిన సమాచారంతో అటవీ శాఖ అధికారులు స్పందించి కొండచిలువను పట్టుకున్నారు.
అనంతరం వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం, కొండచిలువను పరిగి అటవీ శాఖ ఆధ్వర్యంలో సమీపంలోని మహమ్మదాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్‌లోని సహజ ఆవాసంలోకి సురక్షితంగా విడుదల చేశారు.
ఈ సందర్భంగా వన్యప్రాణులను చంపకుండా, వాటికి హాని కలిగించకుండా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

ఫొటోతోనే చరిత్రకు సజీవ రూపం

ఫొటో జర్నలిస్టుల సేవలు చిరస్మరణీయం

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 2(ప్రజా జ్యోతి): వార్తల కంటే ఫొటోలే ప్రజల హృదయాలను ఎక్కువగా ప్రభావితం చేస్తాయని, ఒక్క ఫొటో వేల భావాలను క్షణాల్లో వ్యక్తపరచగలదని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టుల అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చదివిన వార్తను మరిచిపోయినా మనసును కదిలించిన ఫొటో జీవితాంతం గుర్తుంటుందని, ఫొటో కేవలం దృశ్యం మాత్రమే కాదని.. అది చరిత్రకు సాక్ష్యమని స్పీకర్ పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలు, ప్రకృతి విపత్తులు, యుద్ధాలు, సామాజిక సమస్యలను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఏఐ, డిజిటల్ సాంకేతికత ఫోటో జర్నలిజానికి అవకాశాలతో పాటు సవాళ్లను కూడా తెచ్చాయని అన్నారు. మార్ఫింగ్, నకిలీ చిత్రాల నేపథ్యంలో ఫోటో జర్నలిస్టులు వృత్తి నైతికతను కాపాడుకోవాలని సూచించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఫోటో జర్నలిస్టులు కాలానికి సాక్షులని, ఎన్నో కష్టనష్టాల మధ్య విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వారి సంక్షేమానికి జర్నలిస్టుల సంఘం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు స్పీకర్ అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి అమర్, వై. నరేందర్ రెడ్డి, కె. రాంనారాయణ, కల్కూరి రాములు, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, గంగాధర్, కె.ఎన్. హరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై.. పాఠశాల నిర్వహణ

విద్యార్థులే పాలకులు.. ఉపాధ్యాయులే మార్గదర్శకులు!

చదువు చెప్పిన చిన్నారులు.. బాధ్యతలు చేపట్టిన బాల ఉపాధ్యాయులు!



ధారూర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి, ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణను చేపట్టారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు క్రమశిక్షణ, పాఠశాల నిర్వహణ, ఇతర బాధ్యతలను స్వయంగా నిర్వర్తించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎ. అపర్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయ వృత్తిపై ఆసక్తి కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, క్రమశిక్షణతో బోధనలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కె. మాణిక్యం, పాఠశాల సిబ్బంది మల్లేశం, లక్ష్మి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దామర్ చెడ్ నుంచి ఎక్మాయి మెయిన్ రోడ్డు వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం

కర్ణాటక రాకపోకలు మరింత సులభం.. ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు



బషీరాబాద్ నవంబర్ 21 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామం నుంచి ఎక్మాయి వెళ్లే మెయిన్ రోడ్డు వరకు బీటి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి ఈ రోడ్డు నిర్మాణంతో నంద్యానాయక్ తాండ కొత్తూర్ దామర్చేడ్ మైల్వార్ ఎక్మాయి గ్రామాల మీదిగా ప్రజలకు కర్ణాటక రాష్ట్రానికి వెళ్లేందుకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యానాయక్ తాండ ఉపసర్పంచ్ గోపిసింగ్ టోపి రాములు బాసుపల్లి రాములు రెడ్యానాయక్ హీర్యానాయక్ సంతోష్ రవి రవీందర్ సంతోష్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మప్ప కాంటాక్ట్స్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగన్నపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం ప్రారంభం

అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్





చౌడాపూర్ మండలం (ప్రజా జ్యోతి) నవంబర్ 21 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని లింగన్నపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన కార్యక్రమాన్ని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద కుటుంబాలకు భరోసా కల్పించే కార్యక్రమమని తెలిపారు.తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి,పథకానికి అర్హత ఉన్న ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకంపై పూర్తి అవగాహన కల్పించి, ఎవరూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా చూడాలని కోరారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.గ్రామస్థులు ఈ పథకానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని,అర్హత మేరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లింగన్నపల్లి గ్రామ స్థానిక సర్పంచ్ పంది మూటి కిష్టమ్మ హనుమంతు,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,కొత్తపల్లి గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్,కన్మన్ కల్వా గ్రామ సర్పంచ్ కృష్ణవేణి రాజు,గ్రామ నాయకులు తిరుపతి,నవీన్,లాలు ,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీను,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో ఉషనప్ప



దౌల్తాబాద్ నవంబర్, 21(ప్రజాజ్యోతి):దౌల్తాబాద్ మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ భీమా అవైన్ ప్రక్రియను ఎంపీడీవో ఉషణప్ప పర్యవేక్షించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు కూడా అప్లై చేసుకోవాలని సూచించారు, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, భూమి ఉన్నా లేకున్నా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబ యజమాని ఎటువంటి ప్రమాదంలో మరణించిన అతని పేరున భీమ వర్తిస్తుందని తెలిపారు, ఈ అవకాశాన్ని కుటుంబ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషనప్ప,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,సూర్య రిపోటర్ శ్యామ్ సుందర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

కొత్తపల్లిలో ఎడ్ల చంద్రయ్య మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 21 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యం కల్పించారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,ఏ అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్,కొత్తపల్లి గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,కన్మన్ కాల్వ సర్పంచ్ కృష్ణవేణి రాజు,జోగు కృష్ణయ్య,పెంటల రమేష్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

మద్దతు ధరతో ధాన్యం కొనుగోళ్లు చేస్తాం

మంబాపూర్ లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు

తాండూరు ఎమ్మెల్యే జిఎంర్





తాండూరు,పెద్దేముల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి :- వరి పండించే రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం రోజు పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో డీసీఎంస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “వరి ధాన్యం కొనుగోలు” కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ఒక రైతు కూడా ఇబ్బందులకు గురి కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దత్తు ధర క్వింటాల్‌కు రూ. 2,461 మద్దతు ధరతో పాటు, సన్న రకం వరి ధాన్యానికి అదనంగా రూ. 500 బోనస్ కూడ అందించనున్నట్లు చెప్పారు. వరి పండించిన రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిరంతరం పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లొంకా నర్సింలు, కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మధులత శ్రీనివాస్ చారి, స్థానిక సర్పంచ్ తో పాటు పలు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

పచ్చిమిరపకాయల కంటే మంటగా సీఎం మూడేళ్ల పాలన!

వికలాంగుల హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యంపై వినూత్న నిరసన.. డిసెంబర్ 3లోగా హామీలు నెరవేర్చకుంటే లక్షలాది మందితో సీఎం ఇంటి ముట్టడి: గిద్దె రాజేష్





పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడేళ్ల ప్రజాపాలన పచ్చిమిరపకాయల కంటే మంటగా ఉందంటూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో పరిగిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట పచ్చిమిరపకాయలు తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఇప్పటివరకు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. వికలాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్, 100 శాతం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, వికలాంగుల కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహకాలు వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవం లోగా వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి గడువు విధిస్తున్నట్లు తెలిపారు. అప్పటిలోగా హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది వికలాంగులను సమీకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ మాట్లాడుతూ, వికలాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకుంటే రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ నాయకత్వంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. వికలాంగుల హక్కులు, సంక్షేమం సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. చుక్కయ్య, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ హరిజన బాలరాజ్, జిల్లా కార్యదర్శి తోకని వెంకటేష్, పరిగి నియోజకవర్గ నాయకులు ఇప్పటూరి లక్ష్మయ్య, ప్రభాకర్ రెడ్డి, దోమ మండల అధ్యక్షుడు కురువ ఆంజనేయులు, మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు కావటి బాలరాజు, దౌలతాబాద్ మండల అధ్యక్షుడు రాయప్ప, దారూర్ మండల అధ్యక్షుడు మహేష్, గండేడ్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

ఆపద వేళ కుటుంబానికి రూ.5 లక్షల భరోసా

కరీంనగర్ : జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కరీంనగర్ జిల్లాలో ప్రారంభమైన నమోదు శిబిరాలు నెల రోజుల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో క్యాంపులు. కుటుంబానికి ఒకరికి మాత్రమే బీమా నామినీలకు రూ.5 లక్షల పరిహారం. 18 నుంచి 59 ఏళ్లలోపు వారికి అర్హత ఇతర బీమా పథకాల లబ్ధిదారులకూ అవకాశం. కరీంనగర్ జిల్లాలో ఆహార భద్రత కార్డు హౌస్ హోల్డ్స్ 3,49,125 కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు దూరమైతే ఆ ఇంటి పరిస్థితి ఏమిటి? పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు, భవిష్యత్తు బాధ్యతలకు ఆర్థిక భరోసా ఎలా? ఇలాంటి ఆపద సమయంలో పేద కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాలో శుక్రవారం నుంచి నమోదు శిబిరాలు ప్రారంభమయ్యాయని, నెల రోజుల వ్యవధిలో అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో అర్హులైన కుటుంబాల వివరాలను నమోదు చేస్తామని వెల్లడించారు.



కుటుంబానికి ఒకరికి రూ.5 లక్షల బీమా.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. సాధారణంగా కుటుంబాన్ని పోషించే సంపాదనపరుడికి ప్రాధాన్యం ఉంటుందని, ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించేవారు ఉన్నట్లయితే వారిలో ఎవరికి బీమా వర్తింపజేయాలనేది కుటుంబమే నిర్ణయించుకోవాలని సూచించారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో ఆయన లేదా ఆమె ఎంపిక చేసుకున్న నామినీలకు రూ.5 లక్షల పరిహారం అందుతుందని వివరించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉందని, వారికి ఎంతెంత వాటా కేటాయించాలనేది బీమా పొందే వ్యక్తి నిర్ణయించుకోవచ్చని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ సమీపంలోని నమోదు శిబిరాలకు అవసరమైన పత్రాలతో హాజరై వివరాలను నమోదు చేసుకోవాలని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు.

ఎన్టీపీసీ,ఆర్ఎఫ్‌సీఎల్‌లో అమ్మోనియా గ్యాస్ లీకేజీపై మాక్ డ్రిల్

అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు మాక్ డ్రిల్స్ కీలకం:

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ ఆర్ఎఫ్‌సీఎల్ (ఖీఈఅఒ) పరిశ్రమలో అమ్మోనియా గ్యాస్ లీకేజీ సంభవించిన పక్షంలో చేపటాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర రక్షణ, సహాయక చర్యలపై ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్టీపీసీ,సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రమాదకరమైన పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో, సమర్థవంతంగా స్పందించకపోతే ప్రాణ,ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో భద్రతా సిబ్బంది అనుసరించాల్సిన విధానాలు,ప్రమాద తీవ్రతను నియంత్రించడం, బాధితులను సురక్షితంగా రక్షించడం వంటి అంశాలపై క్షేత్రస్థాయి ప్రాక్టికల్ అవగాహన కల్పించడమే మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వివిధ విభాగాల సిబ్బంది సమన్వయంతో వేగంగా స్పందించే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.అలాగే భద్రతా ఏర్పాట్లలో ఉన్న లోపాలను ముందుగానే గుర్తించి,వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. స్థానిక పోలీస్ యంత్రాంగం, పరిశ్రమల భద్రతా విభాగాలు,రెస్క్యూ బృందాలు,ప్రాజెక్టు నిర్వహణ సిబ్బంది మధ్య పరస్పర సమన్వయం మరింత బలోపేతం కావడానికి ఇటువంటి మాక్ డ్రిల్స్ ఎంతగానో దోహదపడతాయని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే లక్ష్యంగా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా, సంసిద్ధంగా ఉండాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఎన్టీపీసీ ఎస్ఐలు వెంకట స్వామి, స్రవంతి, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఎన్టీపీసీ అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కనీసం సెక్రటరీనే లేడు.. నువ్వేం ఇండస్ట్రీలను ఆకర్షిస్తావ్

ఖైరతాబాద్‌లో మన పార్టీ మీద గెలిచి పార్టీ మారిన దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేసింది.. రేపో మాపో ఎన్నికలు రాబోతున్నాయి.. ఈ సమయంలో ఖైరతాబాద్‌లో కాంగ్రెస్ దుకాణం ఖాళీ అవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.. ఇది బీఆర్ఎస్ గెలుపునకు ఒక గొప్ప సూచిక అని అన్నారు సోమాజిగూడ డివిజన్ యువ నాయకుడు మహేశ్ యాదవ్ ఆధ్వర్యంలో త్రినాథ్‌తోపాటు పలువురు కార్యకర్తలు మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి హరీశ్ రావు గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఈ మధ్య రాష్ట్రంలో ఎవరూ సర్వే చేయించినా.. రేవంత్ రెడ్డి చేయించుకున్నా.. ఏజెన్సీలు చేసినా.. ఏ పార్టీ సర్వే చేసినా అన్ని సర్వేల్లో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వస్తుందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రంలోని అన్ని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఇండస్ట్రీలను ఆకర్షిస్తా.. నేను భారత్ సమ్మిట్‌ను పెడతా అంటుండు రేవంత్ రెడ్డి.. అసలు ఈ రాష్ట్రానికి రెండేళ్ల నుంచి పరిశ్రమల కార్యదర్శే లేడు. ఐటీ శాఖకు సెక్రటరీనే లేడు.. నీ బొంద నువ్వేం ఇండస్ట్రీలను ఆకర్షిస్తావ్.. ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్‌కు ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ ఉండాలి.. ఐటీ డిపార్ట్‌మెంట్‌కు ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ ఉండాలి.. చీఫ్ సెక్రటరీని ఇన్‌చార్జ్‌గా పెట్టి నడిపిస్తున్నరు.. ఆ చీఫ్ సెక్రటరీకి సవాలక్ష పనులుంటాయి.. ఆయన ఏం టైం ఇవ్వగలుగుతడు.. ఆయన పరిశ్రమలకు, పారిశ్రామిక వేత్తలకు టైం ఇవ్వగలుగుతడా..? ఐటీ కంపెనీలకు టైం ఇవ్వగలుగుతడా..? మీ పాలన ఎట్లుందంటే ఇండస్ట్రీకి, ఐటీకి కనీసం ఒక సెక్రటరీని కూడా అపాయింట్ చేయని పరిపాలన.. మీ కాంగ్రెస్ పాలన.

మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరికి మత్స్యకారుల నిరసన సెగ

నాగర్ కర్నూల్ కొల్లాపూర్‌లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరికి మత్స్యకారుల నిరసన సెగ తగిలింది. మత్స్యకార దినోత్సవ బహిరంగ సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. మత్స్యకారులను రెండు వర్గాలుగా విడదీసి వేడుకలు నిర్వహిస్తారా అంటూ మంత్రిని మత్స్యకారులు నిలదీసారు. కల్వకోల్లో తన అనుచర మత్స్యకారులతో మంత్రి జూపల్లి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్ సభకు మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి హాజరు కాగానే నిరసన ఎదుర్కున్నారు. మంత్రి జూపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మత్స్యకారులు సభ నుంచి వెళ్లిపోయారు. వెళ్లిపోతున్న మత్స్యకారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేసారు. పోలీసుల ప్రయత్నాలను పట్టించుకోకుండా అసహనం వ్యక్తం చేస్తూ మత్స్యకారులు వెళ్లిపోయారు. మత్స్యకారుల మధ్య విభేదాలకు మంత్రి జూపల్లే కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులు ప్రతి లబ్ధిదారుడి వివరాలను సంబంధిత పోర్టల్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్ కీలకమని, ఈ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు.ఎవరి పేరుపై జీవిత బీమా నమోదు చేయించుకోవాలనుకుంటున్నారో కుటుంబ సభ్యుల నుంచి స్పష్టమైన వివరాలు సేకరించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే బీమా పొందే అవకాశం ఉన్నందున అర్హులైన వ్యక్తిని కుటుంబ సభ్యుల సమ్మతితో గుర్తించాలన్నారు. మా నమోదు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా నమోదు కేంద్రానికి స్వయంగా హాజరుకావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా నామినీ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పోర్టల్‌లో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులో ఒక్క వ్యక్తి మాత్రమే ఉన్న కుటుంబానికి ఈ పథకం కింద బీమా నమోదు చేసుకునే అవకాశం లేదని తెలిపారు. నెల రోజుల వ్యవధిలో బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్దేశిత గడువులోగా అర్హులైన లబ్ధిదారులందరి నమోదు పూర్తయ్యేలా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, ఈ డి యం సందీప్ లు పాల్గొన్నారు.

వెట్‌ల్యాండ్ లను పరిరక్షించాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ : శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వెట్‌ల్యాండ్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జిల్లాలోని తడి భూముల (వెట్‌ల్యాండ్స్) పరిరక్షణ, అభివృద్ధి, నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...వెట్‌ల్యాండ్స్ యొక్క పర్యావరణ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వాటిని కాలుష్యం బారిన పడకుండా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. తడి భూముల ఆక్రమణలను అరికట్టడంతో పాటు, నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వెట్‌ల్యాండ్స్ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనల ప్రకారం వాటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సమావేశానికి హాజరుకాని ఇరిగేషన్ శాఖ అధికారికి మెమో ఇవ్వాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు రిపోర్ట్ పంపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీ అధికారి జోజి, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖ సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రిలో పసికందు కిడ్నాప్ కలకలం...

ఛేదించిన పోలీసులు

సికింద్రాబాద్: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఏడు రోజుల పసికందు కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. అయితే పోలీసులు గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును ఛేదించారు. పసికందును కిడ్నాప్ చేసిన ముఠా రూ.లక్షకు విక్రయించింది. బీహార్ మహిళ ఏడు రోజుల క్రితం ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మూడో కాన్పులోనూ ఆడబిడ్డ పుట్టడంతో మహిళను ముఠా ట్రాప్ చేసింది. ముగ్గురు ఆడపిల్లలు ఉంటే డబ్బులు వస్తాయని తల్లిని నమ్మించింది. పసికందును అపహరించి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. కిడ్నాప్ వ్యవహారంలో ఆరుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. సికింద్రాబాద్ డీసీపీ ఆధ్వర్యంలో పోలీసు బృందం కేసును ఛేదించింది

'చిన్ననాటి నుండే శ్రమ, క్రమశిక్షణ అలవర్చుకోవాలి'

విద్యార్థులకు టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ సూచన

రుద్రంపూర్ : విద్యార్థులు చిన్ననాటి నుండే శ్రమ, క్రమశిక్షణ అలవర్చుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రుల కలలను నెరవేర్చడంతో పాటు దేశ సేవకు సిద్ధం కావాలని కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు. విద్యార్థుల్లో స్వీయ రక్షణ, నైతిక విలువల పెంపుదలపై అవగాహన కల్పించడంలో భాగంగా శనివారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్‌లో గల స్వర్ణ భారతి మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి కష్టమే రేపటి సుఖాలకు వారధి అని, విద్యార్థులు ప్రతిరోజూ పాఠాలను అదే రోజు చదువుకోవాలని సూచించారు. చదువులో సందేహాలు ఎదురైతే భయపడకుండా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లలో గేమ్స్ ఆడుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, సెల్‌ఫోన్లను అవసరానికి మాత్రమే వినియోగించుకోవాలని, వాటికి బానిసలు కావద్దని హితవు పలికారు. ముఖ్యంగా బాలికలు తమ వ్యక్తిగత ఫొటోలను పరిచయం లేని వ్యక్తులకు పంపరాదని హెచ్చరించారు. బహుమతుల పేరుతో వచ్చే నకిలీ సందేశాలను నమ్మవద్దని, ఎవరైనా ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని మంచి జీవితాన్ని గడపవచ్చన్నారు. తమ పరిసరాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి కూడా అవగాహన కల్పించి నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాములు, పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, లక్ష్మీ ప్రసన్న, సల్మా జాఫర్, నాజియా సుల్తానా, రుబీనా ఖాజా పాల్గొన్నారు.